

కొండపనేని టౌన్‌షిప్ పార్కులో మంత్రి నారా లోకేశ్ ముఖాముఖి

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



రామమందిర విరాళాల కేసు: రాజకీయం చేయవద్దని సుప్రీంకోర్టు

ప్రచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 142 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08, మంగళవారం 21-07-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## పాకిస్థాన్‌ను చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం

కోరలు చాస్తున్న పేదరికం




- పాకిస్థాన్‌లో ప్రమాదకర స్థాయికి చేరిన పేదరికం
- గడిచిన ఆరేళ్లలో 21.8శాతం నుంచి 28.9శాతానికి పెరిగిన వైనం
- పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లోనే ఎక్కువ ప్రభావం
- అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభాలే ప్రధాన కారణాలు
- వృద్ధి ఫలాలు సంపన్నులకే.. పేదలకు తప్పని కష్టాలు

దాయాది దేశం పాకిస్థాన్‌ను పేదరికం చుట్టుముడుతోంది. గడిచిన ఆరేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదొడుకులకు లోనుకావడంతో - మిగతా 2 లో

## పశ్చిమాసియా యుద్ధంలో మునిగిన ప్రపంచం

హర్మూజ్, సూయజ్ వ్యాపారానికి పెను ముప్పు!



- హర్మూజ్ ద్వారా చమురు రవాణా రెండొంతులకు పునరుద్ధరణ
- రవాణా పూర్తిగా నిలిచిపోయిందనే వాదనలను కొట్టిపారేసిన అమెరికా
- జోర్డాన్‌లోని అమెరికా బేస్‌పై ఇరాన్ దాడి, ఇద్దరు యూఎస్ సైనికుల మృతి
- సూయజ్ కాలువను మూసివేయడానికి ఇరాన్ ప్రయత్నం?
- యుద్ధం కారణంగా విపరీతంగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటి చమురు రవాణా మార్గాలను ప్రమాదంలోకి - మిగతా 2 లో

## తెలంగాణకు కొత్త మెట్రో

ప్రాజెక్టులకు అనుమతులపై కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు




- తెలంగాణలో కొత్త మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వలేదని కేంద్రం స్పష్టం
- రాజ్యసభలో ఎంపీ ప్రశ్నకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ రాతపూర్వక సమాధానం
- హైదరాబాద్ మెట్రో ఫేజ్-1కు రూ.1,204 కోట్లు ఇచ్చామని వెల్లడి
- ఏపీలో ఎలాంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని స్పష్టీకరణ

తెలంగాణలో కొత్తగా ఎటువంటి మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేయలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. - మిగతా 2 లో

## తిరుమలకు భారీగా భక్తుల రాక

31 కంపార్ట్‌మెంట్లు ఫుల్



- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 31 కంపార్ట్‌మెంట్లు పూర్తి
- శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం
- ఆదివారం రూ. 4.05 కోట్లుగా నమోదైన హుండీ ఆదాయం
- నిన్న శ్రీవారిని దర్శించుకున్న 90,956 మంది భక్తులు

తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. గత కొన్ని - మిగతా 2 లో

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్

కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

- ఢిల్లీలో నీట్ విద్యార్థుల ఆందోళనపై పోలీసుల లాఠీఛార్జ్
- కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రశ్నిస్తున్న యువతపై దాడులు బీజేపీ భయానికి నిదర్శనమన్న సీఎం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్
- విద్యార్థులకు అండగా ఉంటానని స్పష్టం చేసిన రేవంత్




నీట్-యూజీ 2026 పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల చర్యను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా

## స్కైరూట్ విజయం వేళ రాహుల్ వయసుపై

# ప్రధాని మోదీ చురకలు


- ప్రైవేట్ రాకెట్ ప్రయోగించిన యువతను ప్రశంసించిన ప్రధాని మోదీ
- రాహుల్ గాంధీ వయసును ఉద్దేశించి పరోక్షంగా సెటైర్లు
- స్కైరూట్ బృందం సగటు వయసు 28 అని వెల్లడి
- తాను మాట్లాడుతోంది 56 ఏళ్ల యువకుడి గురించి కాదన్న ప్రధాని




పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. భారత్‌లో తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్‌ను విజయవంతంగా

## ఉక్రెయిన్‌లో కార్గో నౌకపై దాడి

నలుగురు భారతీయులతో సహా పలువురు మృతి



- ఉక్రెయిన్‌లోని ఒడెస్సా సమీపంలో పౌర నౌకపై క్షిపణి దాడి
- ధాన్యం లోడుతో వెళుతున్న పౌర కార్గో నౌక లక్ష్యంగా దాడి
- దాడిలో మరో భారతీయుడికి తీవ్ర గాయాలు

ఉక్రెయిన్‌లోని ఒడెస్సా నౌకాశ్రయం సమీపంలో పెను విషాదం చోటుచేసుకుంది. - మిగతా 2 లో

## విద్యార్థులపై లాఠీచార్జ్ స్పందించిన రాహుల్ గాంధీ



- పరీక్షల్లో అక్రమాలపై ఢిల్లీలో విద్యార్థుల భారీ నిరసన
- పార్లమెంట్ వైపు వెళుతున్న ఆందోళనకారులపై పోలీసుల లాఠీచార్జ్
- విద్యార్థులపై దాడి అప్రజాస్వామికమని రాహుల్ గాంధీ తీవ్ర విమర్శ
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని నిరసనకారుల డిమాండ్

పరీక్షల్లో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా పార్లమెంట్ ముట్టడికి యత్నించిన - మిగతా 2 లో

## దశాబ్దాల మొండి సమస్యకు మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం



- మంగళగిరిలో దశాబ్దాల ఇంటి స్థలాల సమస్యకు మంత్రి లోకేశ్ పరిష్కారం
- 'మన ఇల్లు -- మన లోకేశ్' కింద రెండో విడతలో 3 వేల మందికి పట్టాల పంపిణీ
- ఈ నెల 21, 22 తేదీల్లో లబ్ధిదారులకు పట్టాలు అందించనున్న మంత్రి
- నిషేధిత జాబితాలోని భూములకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్లు జారీ
- సుమారు రూ.1,000 కోట్ల విలువైన భూములకు పేదలకు శాశ్వత హక్కులు


ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా నెలకొన్న జటిలమైన భూ సమస్యకు రాష్ట్ర ఐటీ, - మిగతా 2 లో

## ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

# ప్రైవేటీకరణ చేస్తున్నారా?

సీఎం చంద్రబాబు సమాధానం ఇదే!

- సబ్-రిజిస్ట్రార్ ఆఫీసుల ప్రైవేటీకరణ వార్తలు అవాస్తవమన్న చంద్రబాబు
- పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల మాదిరిగా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు అని వివరణ
- దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని అధికారులకు సీఎం ఆదేశం
- ఉద్దేశపూర్వకంగా పిటిషన్లు వేసేవారిని గుర్తించాలని సూచన
- రాష్ట్రంలో 49% వర్షపాత లోటు.. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి




రాష్ట్రంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన,

## పదో తరగతి ఫెయిల్ గ్రేస్ మార్కులతో పాసయ్యా



- చదువుతో పేదరికాన్ని జయించవచ్చన్న మంత్రి నారాయణ
- పదో తరగతి ఫెయిల్ అయినా పట్టుదలతో పైకొచ్చానని వెల్లడి
- నెల్లూరులో ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డుల ప్రదానం
- అవకాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు పిలుపు

చదువుతో పేదరికాన్ని జయించవచ్చని, కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఏపీ - మిగతా 2 లో

## పదో తరగతి ఫెయిల్ గ్రేస్ మార్కులతో పాసయ్యా

మొదటిపేజీ తరువాయి - పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం నెల్లూరు జిల్లాలో జరిగిన 'షైనింగ్ స్టార్ అవార్డ్స్ - 2026' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు, మెడల్స్, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ తన జీవితంలోని ఆసక్తికర విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. తాను పదో తరగతి ఫెయిల్ అయ్యానని, ఆ తర్వాత గ్రేస్ మార్కులతో పాస్ అయినట్లు వెల్లడించారు. ఆ వైఫల్యమే తనలో పట్టుదలను పెంచిందని, మూడేళ్ల డిగ్రీలో యూనివర్శిటీ టాపర్‌గా నిలిచి స్టాటిస్టిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించానని గుర్తుచేసుకున్నారు. కష్టపడి చదివితేనే లక్ష్యాలను చేరుకోగలరని విద్యార్థులకు సూచించారు. చదువు పూర్తయ్యాక వీఆర్సీలో రూ.40 జీతానికి పార్ట్‌టైం లెక్చరర్‌గా పనిచేశానని, ప్రభుత్వ అధ్యాపకుడిగా అవకాశం వచ్చినా రాజీనామా చేసి, ట్యూషన్లు చెబుతూ కష్టపడి ఈ స్థాయికి వచ్చానని వివరించారు. యువనేత నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని మంత్రి కొనియాడారు. ఈ మార్పులను, అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణకు కొత్త మెట్రో

మొదటిపేజీ తరువాయి - సోమవారం రాజ్యసభలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈ విషయాన్ని వెల్లడించారు. బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 26 నగరాల్లో 1,159 కిలోమీటర్ల మేర మెట్రో నెట్‌వర్క్ ఉందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో అమలు చేసిందని, ఈ ప్రాజెక్టుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద కేంద్రం రూ.1,204 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. ఇదే క్రమంలో పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎటువంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని, అందువల్ల కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందించలేదని కూడా స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్-2 విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్స్, పాతబస్తీ మరియు శివారు ప్రాంతాలను కలుపుతూ పలు కారిడార్లలో విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలను (డీపీఆర్) కూడా ఇప్పటికే కేంద్రానికి సమర్పించింది. ప్రాజెక్టు వ్యయాన్ని చెరిసగం పంచుకోవడానికి లేదా అవసరమైతే పూర్తి వ్యయాన్ని భరించడానికైనా సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు మెట్రో విస్తరణ అత్యవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కేంద్ర మంత్రులతో పలుమార్లు చర్చలు జరిపారు. అయితే, కేంద్ర ప్రభుత్వం తాజాగా చేసిన ప్రకటనతో కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన తుది అనుమతులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని స్పష్టమవుతోంది.c


## తిరుమలకు భారీగా భక్తుల రాక

మొదటిపేజీ తరువాయి - రోజులుగా కొనసాగుతున్న రద్దీ సోమవారం కూడా తీవ్రస్థాయిలో ఉంది. దీంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని మొత్తం 31 కంపార్ట్‌మెంట్లు భక్తులతో పూర్తిగా నిండిపోయాయి. ప్రస్తుతం టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. నిన్న ఆదివారం (జులై 19) ఒక్కరోజే 90,956 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారికి 33,046 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.05 కోట్లుగా నమోదైంది. రద్దీకి అనుగుణంగా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఆదివారం నాడు టీటీడీ మొత్తం 4.44 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయించింది. అదేవిధంగా, 2.94 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసింది. యాత్రికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వైద్య కేంద్రాల ద్వారా 3,708 మందికి వైద్య సేవలు అందించినట్లు టీటీడీ వెల్లడించింది. భక్తుల రద్దీ కొనసాగుతున్నందున, యాత్రికులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జ్... స్పందించిన రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి - విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత అప్రజాస్వామికమని, భారతీయ సంప్రదాయానికి విరుద్ధమని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తరుణంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు ఢిల్లీ వేదికగా నిరసన చేపట్టారు. నీట్ వంటి పోటీ పరీక్షల్లో వరుసగా చోటుచేసుకుంటున్న పేపర్ లీకేజీలు, ఇతర అక్రమాలపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో చోటుచేసుకున్న తోపులాటతో ఉద్రిక్తత నెలకొనగా, ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేసి, టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు. "ఢిల్లీ వీధుల్లో నిరసన తెలుపుతున్న వారు నేరస్థులు కాదు, తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులు. వారిపై బలప్రయోగం చేయడం తగదు" అని ఆయన హితవు పలికారు. దేశంలో 152 పేపర్ లీకేజీల వల్ల సుమారు 7.5 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నా, ప్రభుత్వం మాత్రం బాధ్యులను కాపాడటానికే ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.o

## ఉక్రెయిన్‌లో కార్గో నౌకపై దాడి



మొదటిపేజీ తరువాయి - ధాన్యంతో వెళుతున్న ఒక పౌర కార్గో నౌకపై క్షిపణి దాడి చేయడంతో, నలుగురు భారతీయులతో సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. నల్ల సముద్రంలో పౌర నౌకల భద్రతకు పొంచి ఉన్న ముప్పును ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోంది. కాగా, ఈ క్షిపణి దాడి చేసింది రష్యానే అని ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. టర్కీకి చెందిన, గినియా-బిస్సావ్ పతాకంతో ప్రయాణిస్తున్న 'గోల్డెన్ లియో' అనే బల్క్ క్యారియర్ నౌక, జూలై 19న ఒడెస్సా పోర్టు నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే ఈ దాడికి గురైంది. ప్రమాద సమయంలో నౌకలో మొత్తం 17 మంది సిబ్బంది ఉన్నారు. సహాయక బృందాలు కొందరిని రక్షించి ఒడెస్సాలోని ఆసుపత్రికి తరలించాయి. ఈ ఘటనలో ఉక్రెయిన్ పైలట్‌తో పాటు మరికొందరు మరణించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నౌకలో మొత్తం ఐదుగురు భారతీయులు ఉన్నట్లు భారత విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. వారిలో నలుగురు దుర్మరణం పాలవ్వగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉక్రెయిన్‌లోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధితులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తోంది. "ఉక్రెయిన్‌లోని తాజా పరిస్థితులను తమ బృందం నిశితంగా పర్యవేక్షిస్తోందని, బాధితులకు అండగా నిలిచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని విదేశాంగ శాఖ పేర్కొంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వ్యక్తి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. "వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడం, అమాయక పౌర సిబ్బంది ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం, నౌకాయానం మరియు వాణిజ్య స్వేచ్ఛకు ఆటంకం కలిగించడం అత్యంత విచారకరం. ఇలాంటి దాడులు ఏమాత్రం ఆమోదయోగ్యం కావు" అని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

## దశాబ్దాల మొండి సమస్యకు మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం

మొదటిపేజీ తరువాయి - విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం చూపారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు యాజమాన్య హక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, 'మన ఇల్లు -- మన లోకేశ్' కార్యక్రమం కింద రెండో విడతలో సుమారు 3,000 కుటుంబాలకు ఈ నెల 21, 22 తేదీల్లో శాశ్వత పట్టాలు పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గంలోని కొండవాలు, అటవీ, దేవాలయ భూముల్లో వేలాది కుటుంబాలు దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నాయి. అయితే, ఆ స్థలాలపై వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ ఆస్తులను పిల్లలకు బదిలీ చేయాలన్నా, అత్యవసరానికి రుణం పొందాలన్నా వీలుకాని దుస్థితి నెలకొంది. ఎన్నికల ప్రచారంలో ఈ సమస్యను గుర్తించిన లోకేశ్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు చేపట్టారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే తొలి విడతలో భాగంగా రత్నాల చెరువు, యర్రబాలెం, నీరుకొండ వంటి ప్రాంతాల్లో 3,002 మందికి సుమారు రూ.1,000 కోట్ల విలువైన భూములపై శాశ్వత హక్కులు కల్పించారు. ప్రస్తుతం రెండో విడతలో భాగంగా మంగళగిరి డీజీపీ కార్యాలయం సమీపంలోని సీకే కన్వెన్షన్ హాలులో పట్టాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ విడతలో అందించే పట్టాల మార్కెట్ విలువ కూడా సుమారు రూ.1,000 కోట్లు ఉంటుందని అంచనా.

**వివిధ కేటగిరీల కింద పట్టాల పంపిణీ:**

సెక్షన్ 22ఏ సమస్యకు పరిష్కారం: మంగళగిరి, నవులూరు గ్రామాల్లోని కొన్ని సర్వే నంబర్ల భూములు సెక్షన్ 22ఏ(1)(ఖ) కింద నిషేధిత ఆస్తుల జాబితాలో ఉండటంతో 1,622 నివాస గృహాల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఈ నిషేధాన్ని తొలగిస్తూ, ఆర్డీవో ధ్రువీకరించిన 'ప్రాపర్టీ ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ల'ను మంత్రి లోకేశ్ లబ్ధిదారులకు అందజేయనున్నారు.

**స్టీల్ బ్రిడ్జ్ నిర్వాసితులకు పట్టాలు:** అమరావతిలో బకింగ్‌హామ్ కాలువపై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణంతో నిర్వాసితులైన 81 మందికి పునరావాసం కింద ఆత్మకూరు లేఅవుట్‌లో ప్లాట్లను కేటాయించారు. వీరికి సంబంధించిన పట్టాలను కూడా ఈ కార్యక్రమంలో పంపిణీ చేయనున్నారు.

**+.ఓ.వీం.చీశీ.30 కింద క్రమబద్ధీకరణ:** 150 చదరపు గజాల లోపు విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను క్రమబద్ధీకరిస్తూ 906 పట్టాలను సిద్ధం చేశారు. వీటిలో తాడేపల్లి మండలానికి 630, మంగళగిరి మండలానికి 276 పట్టాలు ఉన్నాయి. మొత్తంమీద, దశాబ్దాలుగా కాగితాలపై హక్కుల్లేక అభద్రతాభావంతో జీవిస్తున్న వేలాది కుటుంబాలకు మంత్రి లోకేశ్ చొరవతో శాశ్వత భరోసా లభించనుంది.

## ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రైవేటీకరణ చేస్తున్నారా?

మొదటిపేజీ తరువాయి - సులభతరమైన సేవలు అందించేందుకే 'రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు' (=ాఖ) ఏర్పాటు చేస్తున్నామని, దీనిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ అంశం చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలు అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను స్థాపిస్తున్నాం. ఇది ఎంతమాత్రమూ ప్రైవేటీకరణ కాదు" అని తేల్చిచెప్పారు. డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి ఇబ్బంది లేని విధంగా మార్గాలు చూపెడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల మాదిరిగానే ఈ కేంద్రాలు పనిచేస్తాయని, వాటి పనివిధానాన్ని ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల వల్ల ఆ ప్రక్రియ ఎంత సులువుగా మారిందో, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కూడా అదే విధంగా మారుతుందని ఆయన వివరించారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగానే ఈ కేంద్రాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. "వాస్తవాలను ప్రజలకు వివరించి, రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయాల్సిన బాధ్యత అధికారులదే. ఇక డాక్యుమెంట్ రైటర్లు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి ఉపాధికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తాం" అని భరోసా ఇచ్చారు.

**వివిధ అంశాలపై సీఎం కీలక ఆదేశాలు**

సమీక్షలో భాగంగా పలు ఇతర అంశాలపైనా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. 'దీపం-2.0' పథకం లబ్ధిదారులకు సబ్సిడీ చెల్లింపులను క్రమబద్ధంగా చేపట్టాలని, వీలైతే నిర్దిష్ట తేదీల్లో చెల్లింపులు చేసేలా చూడాలని సూచించారు. పౌరసరఫరాల, ఆర్థిక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి, సాంకేతిక అంశాలను పరిశీలించి దీనిని అమలు చేయాలన్నారు. అదేవిధంగా, కేవలం ప్రభుత్వాన్ని, అధికారులను బద్నాం చేయాలనే ఉద్దేశంతో ప్రజాప్రయోజనం లేని ఫిర్యాదులు చేసే 'లిటిగెంట్ పిటిషనర్ల'ను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారు. "రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి 81 మందిని గుర్తించాం. ఒక్కొక్కరు సగటున 246 పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. వీరి వివరాలను జిల్లా కలెక్టర్లకు పంపాలి. ప్రజాప్రయోజనం ఉన్న పిటిషన్లను తప్పక పరిశీలించాలి, కానీ దురుద్దేశంతో వేసే వాటిని గుర్తించాలి" అని అన్నారు. ఆర్థికేతర ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, ఆర్థికపరమైన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో 49 శాతం వర్షపాత లోటు ఉందని, దీని ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ వ్యూహాలు అన్వేషించాలని సీఎం సూచించారు. రైతుల్లో అవగాహన కల్పించి, మెట్ట పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## పాకిస్థాన్‌ను చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం

మొదటిపేజీ తరువాయి - ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదొడుకులకు లోనుకావడంతో నిరుపేదల సంఖ్య ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయింది. వరుస ఆర్థిక సంక్షోభాలు, అధిక ద్రవ్యోల్బణం, బలహీనమైన వృద్ధి రేటు వంటి కారణాలతో కుటుంబ ఆదాయాలు గణనీయంగా క్షీణించాయి. ఫలితంగా దేశ జనాభాలో దాదాపు 29 శాతం మంది పేదరిక రేఖకు దిగువన జీవిస్తున్నారని ఒక తాజా నివేదిక వెల్లడించింది. 2018-19లో 21.8 శాతంగా ఉన్న పేదరికం, 2024-25 నాటికి 28.9 శాతానికి చేరింది. అంటే కేవలం ఆరేళ్లలోనే పేదరికం 7 శాతం పెరిగింది. హౌస్‌హోల్డ్ ఇంటిగ్రేటెడ్ ఎకనామిక్ సర్వే (హెచ్‌ఐఈఎస్), పాకిస్థాన్ సోషల్ అండ్ లివింగ్ స్టాండర్డ్స్ మెజర్‌మెంట్ (పీఎస్ఎల్ఎం) డేటా ఆధారంగా 'డాన్' పత్రిక ఈ విశ్లేషణను ప్రచురించింది. దాదాపు ఆరేళ్ల విరామం తర్వాత విడుదలైన ఈ గణాంకాలు.. దేశం ఎదుర్కొన్న బహుళ సంక్షోభాల ప్రభావాన్ని స్పష్టం చేస్తున్నాయి. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలపై ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉంది. గ్రామీణ పాకిస్థాన్‌లో పేదరికం సుమారు 8 శాతం మేర పెరగగా, పట్టణ ప్రాంతాల్లో ఇది 6 శాతంగా నమోదైంది. పదేపదే తలెత్తిన చెల్లింపుల సంక్షోభం, కోవిడ్-19 మహమ్మారి, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, దీర్ఘకాలిక స్థూల ఆర్థిక సర్దుబాట్లు వంటివి ఈ దుస్థితికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. విశ్లేషకులు ఈ పరిస్థితిని జీవన ప్రమాణాల మెరుగుదల విషయంలో 'కోల్పోయిన దశాబ్దం'గా అభివర్ణిస్తున్నారు. గత రెండు సర్వేల మధ్య కాలంలో ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేసిన తర్వాత చూస్తే, సగటు కుటుంబ ఆదాయాలు, వినియోగం గణనీయంగా తగ్గినట్లు నివేదిక పేర్కొంది. ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉన్నప్పటికీ, పేదరికం పెరగడం ఆందోళన కలిగించే అంశం. ఈ వృద్ధి ఫలాలు ఎక్కువగా ఉన్నత ఆదాయ వర్గాలకే చేరాయని, దిగువ ఆదాయ వర్గాల వాస్తవ ఆదాయాలు, కొనుగోలు శక్తి తీవ్రంగా దెబ్బతిన్నాయని ఇది సూచిస్తోంది. పేద కుటుంబాలు ఎక్కువగా రోజువారీ వేతనాలపై ఆధారపడతాయి. అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక అంతరాయాల వల్ల ఈ వర్గాలే ఎక్కువగా నష్టపోయాయి. మరోవైపు, సంపన్న వర్గాలు రియల్ ఎస్టేట్, ఆర్థిక పెట్టుబడుల వంటి ఆస్తులను కలిగి ఉండటంతో, ధరల పెరుగుదల ప్రభావాన్ని తట్టుకోగలిగారు. దీంతో దేశంలో ఆదాయ అసమానతలు మరింత పెరిగాయి. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, బాహ్య ఆర్థికపరమైన రిస్కుల మధ్య, పెరుగుతున్న పేదరికాన్ని, విస్తరిస్తున్న అసమానతలను పరిష్కరిస్తూనే ఆర్థిక వృద్ధిని కొనసాగించడం పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలుగా మారింది.

## స్కైరూట్ విజయం వేళ.. రాహుల్ వయసుపై ప్రధాని మోదీ చురకలు

మొదటిపేజీ తరువాయి - ప్రయోగించిన హైదరాబాద్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్'ను అభినందిస్తూనే, రాహుల్ గాంధీ వయసును ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మీడియాతో మాట్లాడిన ప్రధాని, దేశం సాధించిన ఇటీవలి విజయాలను ప్రస్తావించారు. "భారత్ నుంచి తొలి ప్రైవేట్ రాకెట్‌ను ప్రయోగించిన స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు కేవలం 28 ఏళ్లేనని నాకు తెలిసింది. ఇంతటి అతి పిన్న వయస్కులు ఈ ఘనతను సాధించారు. నేను ఇక్కడ 56 ఏళ్ల 'యువకుడి' గురించి మాట్లాడటం లేదు... రోదసిలో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన 28 ఏళ్ల యువత గురించి మాట్లాడుతున్నాను" అని మోదీ పేర్కొన్నారు. జూన్ మాసంలో 56వ ఏట అడుగుపెట్టిన రాహుల్ గాంధీని ఉద్దేశించే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టమవుతోంది. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ శనివారం 'విక్రమ్-1' రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ ప్రయోగం ద్వారా అమెరికా, చైనాల తర్వాత ప్రైవేట్ ఆర్బిటల్ ప్రయోగ సామర్థ్యాలను కలిగిన మూడో దేశంగా భారత్ రికార్డు సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం కొన్ని దేశాలకు మాత్రమే పరిమితమైన ఈ ఘనతను భారత యువత సాధించడం దేశానికే గర్వకారణమని మోదీ కొనియాడారు. గత ఏడాది వర్షాకాల సమావేశాల కంటే ముందు ఓ భారత పౌరుడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న అంశాన్ని కూడా ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పార్లమెంట్ సమావేశాలు అర్థవంతంగా, ఫలప్రదంగా సాగాలని, ప్రజా సమస్యలపై లోతైన చర్చలు జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## పశ్చిమాసియా యుద్ధంలో మునిగిన ప్రపంచం



మొదటిపేజీ తరువాయి - నెట్టేసింది. అమెరికా వైమానిక దాడులు, ఇరాన్ ప్రతీకార దాడుల నడుమ హర్మూజ్ జలసంధి ద్వారా చమురు రవాణా ప్రస్తుతం యుద్ధానికి ముందు నాటితో పోలిస్తే సుమారు మూడింట రెండు వంతులకు చేరుకుందని ట్రంప్ ప్రభుత్వం తెలిపింది. అదే సమయంలో, ఇరాన్ ఈ ఘర్షణను మరింత విస్తృతం చేస్తూ సూయజ్ కాలువకు కూడా ముప్పు తలపెట్టే అవకాశం ఉందని నాటో మాజీ కమాండర్ హెచ్చరించారు. హర్మూజ్ జలసంధి ద్వారా రవాణా పూర్తిగా స్తంభించిపోయిందనే వార్తలను అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ తోసిపుచ్చారు. ప్రస్తుత సగటు ప్రకారం ఈ జలసంధి ద్వారా రోజుకు 70 మిలియన్ బారెళ్ల చమురు, బైపాస్ పైప్‌లైన్ల ద్వారా మరో 70 మిలియన్ బారెళ్ల చమురు సరఫరా అవుతోందని ఆయన వెల్లడించారు. గల్ఫ్ ప్రాంతం నుండి మొత్తం 140 మిలియన్ బారెళ్ల సరఫరా జరుగుతోందని, ఇది గత మార్చి నెలతో పోలిస్తే గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఓడల సంఖ్య తగ్గినప్పటికీ, ప్రపంచ మార్కెట్‌కు కొరత లేకుండా చూడటానికి పెద్ద ట్యాంకర్లను ఉపయోగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ జరిపిన దాడిలో ఇద్దరు అమెరికా సైనికులు మరణించగా, మరొకరు గల్లంతయ్యారు. దీనికి ప్రతీకారంగా అమెరికా దళాలు ఇరాన్‌పై సరికొత్త దాడులు జరిపాయి. ఇరాన్ సహకారం ఉన్నా లేకపోయినా ఈ జలసంధి ద్వారా రవాణాకు రక్షణ కల్పిస్తామని అమెరికా పేర్కొంది. అయితే డెమొక్రాటిక్ సెనేటర్ మార్క్ వార్నర్ ఈ అంచనాలను తప్పుపట్టారు. యుద్ధం కారణంగా వర్జీనియాలో పెట్రోల్ ధర గాలన్‌కు 2.81 డాలర్ల నుండి 4 డాలర్లకు, డీజిల్ ధర 5 డాలర్లకు పెరిగిందని, ఈ యుద్ధం ఒక పెద్ద విపత్తు అని ఆయన విమర్శించారు. నాటో మాజీ సుప్రీం అలైడ్ కమాండర్, రిటైర్డ్ అడ్మిరల్ జేమ్స్ స్టావ్రిడిస్ ఇరాన్ తదుపరి వ్యూహంపై సంచలన హెచ్చరికలు చేశారు. హర్మూజ్ జలసంధి మాత్రమే కాకుండా, పశ్చిమ ప్రాంతంలో ఉన్న హౌతీ తిరుగుబాటుదారులను వాడుకుని సూయజ్ కాలువను మూసివేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తోందని అన్నారు. ఎర్రసముద్రం ఉత్తర సరిహద్దుకు సమీపంలో ఉన్న జోర్డాన్‌పై ఇటీవల జరిగిన దాడులకు, ఈ వ్యూహానికి సంబంధం ఉండవచ్చని ఆయన విశ్లేషించారు. ఇరాన్ కనుక సూయజ్ కాలువను అడ్డుకుంటే ప్రపంచ వాణిజ్యం కోలుకోలేని దెబ్బతింటుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఉద్ధవ్ ఠాక్రేకు భారీ షాక్
## ఆరుగురు ఎంపీలు షిండే వర్గంలో విలీనం

మొదటిపేజీ తరువాయి - ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో విలీనం కావడానికి స్పీకర్ ఓం బిర్లా శనివారం అధికారికంగా ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయం ఠాక్రే వర్గానికి రాజకీయంగా తీవ్ర నష్టం చేకూర్చింది. ఈ పరిణామంతో లోక్‌సభలో ఏక్‌నాథ్ షిండే వర్గం బలం 7 నుంచి 13కి పెరిగింది. అదే సమయంలో ఉద్ధవ్ ఠాక్రే వర్గం బలం కేవలం ముగ్గురు ఎంపీలకే పరిమితమైంది. దీనివల్ల సభలో అధికార ఎన్డీఏ కూటమి బలం 319కి చేరింది. జూలై 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ పరిణామం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. గత జూన్ నెలలో శివసేన (యూబీటీ)కు చెందిన తొమ్మిది మంది ఎంపీలలో ఆరుగురు తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. పార్టీ మౌలిక సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని, కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వారు షిండే వర్గంలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలోనే తమను షిండే వర్గంలో విలీనం చేయాలని కోరుతూ స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు. మరోవైపు, పార్టీ ఫిరాయించిన ఆరుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్ ఠాక్రే స్పీకర్‌ను కోరారు. అయితే, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ (9 మందిలో 6 మంది) తమకు ఉందని రెబల్ ఎంపీలు వాదించారు. తాజాగా లోక్‌సభ టేబుల్ ఆఫీస్ జారీ చేసిన సర్క్యులర్‌లో, ఆరుగురు ఎంపీల విలీనాన్ని స్పీకర్ గుర్తించినట్లు అధికారికంగా వెల్లడించారు.


# అంబులెన్స్‌తోనే సేవలు

మరమ్మతులకు గురైన వాహనాన్ని వెంటనే వినియోగంలోకి తేవాలని ప్రజల డిమాండ్




**చింతపల్లి, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు అంబులెన్స్‌లు అందుబాటులో ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ఒక్క అంబులెన్స్‌తోనే అత్యవసర వైద్య సేవలు కొనసాగుతున్నాయి. మరో అంబులెన్స్ మరమ్మతుల కోసం నిలిపివేయబడింది. అయితే, ఆ వాహనాన్ని తిరిగి వినియోగంలోకి తీసుకురావడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క అంబులెన్స్‌తోనే సేవలు కొనసాగుతుండటంతో, ఒకేసారి అత్యవసర కేసులు వచ్చిన సందర్భాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఇతర ఆసుపత్రులకు తరలించాల్సి వచ్చినప్పుడు ఒకే వాహనంలో పలువురిని కిక్కిరిసిన పరిస్థితుల్లో తరలించాల్సి వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రాంతాలకు వైద్య సేవలు అందించే ప్రధాన ఆసుపత్రిగా ఉన్న చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్‌ల కొరత తీవ్ర ప్రభావం చూపుతోందని ప్రజలు పేర్కొంటున్నారు. మరమ్మతులకు గురైన అంబులెన్స్‌ను వెంటనే బాగు చేసి తిరిగి సేవల్లోకి తీసుకురావాలని, అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇరాన్‌లోని కెర్మాన్‌షా ప్రావిన్స్‌లో భూకంపం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 20 (అఖండ భూమి న్యూస్);** ఇరాన్‌లోని కెర్మాన్‌షా ప్రావిన్స్‌లో భూకంపం ఇరాన్‌లోని కెర్మాన్‌షా ప్రావిన్స్‌లో సోమవారం 5.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంప ప్రకంపనలతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే ఇప్పటివరకు ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగినట్లు అధికారిక సమాచారం వెలువడలేదు. అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రభావిత ప్రాంతాల్లో సహాయక బృందాలను అప్రమత్తం చేశారు.


## నేటి నుంచి అమర్‌నాథ్ యాత్ర తాత్కాలికంగా నిలిపివేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ప్రతికూల వాతావరణ పరిస్థితులలో యాత్రను నిలిపివేస్తున్నట్లు అధికారుల ప్రకటన.. భక్తుల భద్రత కారణంగా బాల్తాల్, పహల్గాం మార్గాల నుంచి యాత్ర నిలిపివేత.. ఇప్పటివరకు మంచు శివలింగాన్ని 3.7 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు.

## లింగంపేట్ మండల టి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు తక్కెళ్ళ మోహన్ రెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సంపత్ గౌడ్ ..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 20 (అఖండ భూమి న్యూస్);** ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని లింగంపేట్ మండలం భవానీపేట్ గ్రామానికి చెందిన తక్కెళ్ళ మోహన్ రెడ్డి ని ఎల్లారెడ్డి నియోజకవర్గ టి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆదేశాల మేరకు టి ఆర్ ఎస్ పార్టీ లింగంపేట్ మండల యువజన విభాగం అధ్యక్షులు గా ఎన్నుకున్నట్లు లింగంపేట్ మండల టి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సాయిరాం.తెలిపారు . లింగంపేట్ మండల యువజన విభాగాన్ని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సంపత్ గౌడ్ తెలిపారు.

## ఆత్మహత్య ప్రయత్నంలో వ్యక్తి ప్రాణాలను కాపాడిన పోలీసులు

- డయల్-100కు సమాచారం అందగానే మెరుపువేగంతో స్పందించిన పోలీసు సిబ్బంది

- కేవలం 10 నిమిషాల్లో రైల్వే ట్రాక్‌పై గుర్తించి సురక్షితంగా రక్షించిన పోలీసులు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20. (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి పట్టణంలో ఆత్మహత్య చేసుకుంటానని ఇంట్లో చెప్పి వెళ్లిపోయిన ఓ వ్యక్తిని పోలీసులు సమయస్ఫూర్తితో స్పందించి సురక్షితంగా రక్షించారు. నిన్న రాత్రి ఆ వ్యక్తి ఇంటి నుంచి వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే డయల్-100కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే కామారెడ్డి పోలీసు సిబ్బంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా మెరుపువేగంతో స్పందించారు. బీసీ కానిస్టేబుల్ అరుణ్‌తో పాటు పోలీసు బృందం వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించి, అందిన సమాచారాన్ని సమర్థంగా విశ్లేషిస్తూ కేవలం 10 నిమిషాల్లోనే రైల్వే ట్రాక్‌పై ఉన్న వ్యక్తిని గుర్తించింది. ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకముందే అతడిని సురక్షితంగా అదుపులోకి తీసుకుని కుటుంబ సభ్యులకు అప్పగించింది. పోలీసుల తక్షణ స్పందన, అప్రమత్తత, వేగవంతమైన చర్యల వల్ల ఒక విలువైన ప్రాణం నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర మాట్లాడుతూ, “ప్రతి ప్రాణం అమూల్యమైనది. సమస్య ఏదైనా ఆత్మహత్య పరిష్కారం కాదు. ఆపదలో ఉన్నవారు వెంటనే కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా పోలీసులను సంప్రదించాలి. అత్యవసర పరిస్థితుల్లో డయల్-100కు సమాచారం అందిస్తే పోలీసులు వెంటనే స్పందిస్తారు,” అని తెలిపారు. మానసిక ఒత్తిడి లేదా నిరాశతో బాధపడుతున్న వారు ఒంటరిగా మౌనంగా ఉండకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా మానసిక ఆరోగ్య నిపుణుల సహాయం పొందాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## కామారెడ్డి ప్రజావాణిలో 121 దరఖాస్తులు స్వీకరణ

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ విక్టర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 20 (అఖండ భూమి న్యూస్).;** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ విక్టర్. ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 121 దరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులను అదనపు కలెక్టర్ స్వయంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐ=హా పాండు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి స్థానిక తాసిల్దార్ కి జేపీసీ ఆధ్వర్యంలో వినతి





**బెల్లంపల్లి జులై 20(అఖండ భూమి న్యూస్):** కబ్జాలకు గురవుతున్న బెల్లంపల్లి కన్నాల శివారు సర్వే నంబర్ 60, 112, భూములను భూమాఫియా, కబ్జా కోరల్లో నుండి కాపాడి ఇంటి స్థలాలు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లకు కేటాయించి ఇంటి స్థలాలు లేని పేదలకు న్యాయం చేయట గురించి,భూకబ్దాదారులపై తమరు తీసుకున్న చర్యలు ఏమిటి. కన్నాల గ్రామపంచాయతీ శివారులో సర్వే నంబర్ 60,112,142,143,114.లలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు కలవు.ఇట్టి భూములను రియల్ ఎస్టేట్,భూమాఫియా,ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆయా పార్టీలలో చేరి,కబ్జాలు చేసే దళారీలు,బడా వ్యాపారస్తులకు,డబుల్ రూములు ఇండ్లు నిర్మించిన కాంట్రాక్టర్,కన్నాల తాజా మాజీ సర్పంచ్ కుటుంబం సహా కబ్జాలు చేసి విక్రయించటం,సింగిల్ రూమ్ లు నిర్మించి గ్రామపంచాయతీ నుండి పాత గతించిపోయిన సంవత్సరాలు,తేదీలలో ఇంటి పన్నులు కట్టినట్టు రసీదులు సృష్టించి వాటిని విక్రయించడం,రెవెన్యూ వారేమో ఎకరాల కొద్ది లావని పట్టాలు చేయటం,పరిపాటిగా మారిపోయింది. ఇంతే కాకుండా ఈ ప్రాంతంలో కొద్ది మొత్తంలో పట్ట భూమి కొనుగోలు చేసి దానిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములను కూడా తమ వెంచర్లలలో కలుపుకొని ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారు.ఈ ప్రాంతంలో ఉన్న ఎర్రకుంట చెరువును సైతం కబ్జా చేశారు.దీనిని పునరుద్ధరించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కలెక్టర్ స్థాయిలో ఫిర్యాదు చేశాయి.తమరు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి విచారణ కూడా జరిపి ఇరిగేషన్ అధికారులకు సూచనలు కూడా చేశారు.సర్వేలు కూడా జరిపించారు.కానీ పాత మ్యాపుల్లో ఉన్న చెరువు భూమి రియల్ ఎస్టేట్ వారికి అనుకూలంగా కుదిరించబడింది.చెరువు మత్తడి,కట్ట, నిర్మిస్తామని,తాత్కాలికంగా ఇసుక బస్తాలతో గండి పూర్తి చేస్తామన్న ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు.ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేస్తున్న వారికి నాలా,డి.సి.సి.పి. అనుమతులు లేవు ప్రభుత్వ భూముల్లో నిర్మిస్తున్న వాటిని గ్రామపంచాయతీ వారు ఇంటి నెంబర్లు అనుమతులు ఇస్తూ రియల్ ఎస్టేట్ భూమాఫియాతో కుమ్మక్కై ప్రభుత్వ భూములు కబ్జా చేసే వారికి తోడ్పడుతున్నారు.గుట్టలకు గుట్టలు తొలిచి ఎర్రగుంట చెరువులో నింపి ఆ నేమెళ్ళ గుట్టను కూడా అక్రమించారు వీరిపై ఎటువంటి చర్యలు లేవు, కారణం వీరు,వీరి వెనుక బలమైన రాజకీయ నాయకుల అండదండలతో అధికారుల పై ఒత్తిడి తీసుకురావడమే కారణం.ఇప్పటికైనా పైన పేర్కొన్న అన్ని విషయాల పట్ల కులకషంగా పరిశీలించి, విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వ భూములను కాపాడాలని కబ్జాదారుల పట్ల కఠినంగా వ్యవహరించాలని విప్లవ కార్మిక సంఘాల జేపీసీగా మేము విన్నవిస్తున్నాము.మరి ముఖ్యంగా గత వారం క్రితం నేమిల గుట్టను తొలిచి పనులు వెంచర్స్ చేస్తున్నారు ఇట్టి విషయమై బెల్లంపల్లి డిప్యూటీ తాసిల్దారును సంప్రదించగా మాకు ఎలాంటి సంబంధం లేదు మైనింగ్ అండ్ జియాలజికల్ వారిని సంప్రదించాలని చెప్పినారు.మేము వెళ్లి ఏడి ని సంప్రదించగా గుట్టలను తొలిచే దానికి మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పడం జరిగినది.ఇప్పటికైనా జిల్లా పాలన అధికారి,బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు తక్షణమే చొరవ తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు గైకొనాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నాము.లేనిపక్షంలో జేపీసీ ఆధ్వర్యంలో జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులు బాధ్యత వహించవలసి ఉంటుంది అని డిమాండ్ చేస్తున్నాం. తమరు భూకబ్దదారులపై ఎలాంటి చర్యలు తీసుకపోక పోవడం ద్వారానే పెట్రేగిపోతున్నారనేదానికి నిదర్శనం. మేము గత సంవత్సరం నుండి తమకు భూ కబ్జాదారుల విషయంపై అర్జీలు ఎన్ని పెట్టిన ఫలితం మాత్రం శూన్యం..

**విప్లవ కార్మిక సంఘాల జేపీసీ**

1)టీ.మణిరాం సింగ్ (టీఎన్టీయూసీ)ప్రధాన కార్యదర్శి

2)అంబాల మహేందర్ రాష్ట్ర నాయకులు,సింగరేణి గని కార్మిక సంఘం(ఎస్జీకేఎస్)

3)ఎం.పోశ మల్లు,శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి (ఏఐఎఫ్టీయూ)

4)గోగర్ల శంకర్ రాష్ట్ర నాయకులు (టీయూసీఐ)ఒక ప్రకటనలో తెలిపారు.

# భవన నిర్మాణ కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

లేబర్ కోట్లను రద్దు చేయాలి..

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చర్యలను విడనాడాలి..


చంద్రశేఖర్ సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 20 (అఖండ భూమి న్యూస్);** భవన నిర్మాణ సిఎస్ సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించి అడిషనల్ కలెక్టర్ విక్టర్ సార్ కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద భీమా మరణానికి 10 లక్షలు సహజమానానికి రెండు లక్షల పెంచుతూ శాశ్వత పక్షిక అంగవైకల్యం ఈ నాలుగు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 12 ను జూలై తేదీ 22 7 2025 నా విడుదల చేసింది. ఈ జీవోను విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేటు బీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి 250 కోట్లు ఏర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి 94 కోట్లు ట్రయల్ బేజర్ అనే బ్రోకర్స్ సంస్థ ద్వారా 346 కోట్లు ప్రైవేటు బీమా కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారు అని అన్నారు. 1996 భవన నిర్మాణ కార్మికులు కేంద్ర చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వడం దుర్మార్గం కార్మికులకు అవసరంలేని సిఎస్ సంస్థ హెల్త్ టెస్టులు చేస్తూ బోర్డు నిధులను దుబ్బాక చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే సిఎస్ హెల్త్ టెస్టులను రద్దుచేసి కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు 1996 బాండ్న నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరి కమిటీని నియమించి వా నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులు ఖర్చు చేయాలి కానీ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కంపెనీ నియమించకుండా ప్రభుత్వము కార్మిక శాఖ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములను అప్పగించి కార్మికుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తున్నారు అని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 2029 నుండి 2025 వరకు బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులు 20 లక్షలు మంది ఉండగా 15 లక్షల మందిని మాత్రమే రెన్యువల్ చేసి ఒక్కొక్క కార్మికుడికి ప్రీమియం 239 రూపాయలు చొప్పున 15 లక్షల మంది కార్మికులకు 346.36 కోట్లు ప్రైవేటు బీమా కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టారు. 13 లక్షలకు పైగా కార్మికుల కార్డులు రెన్యువల్ చేయకుండా వారికి అన్యాయం చేస్తున్నారు అని అన్నారు. ప్రస్తుతం బోర్డు అమలు చేస్తున్న 12 రకాల స్కీముల్లో నాలుగు మాత్రమే ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చి మిగతా ఎనిమిది స్కీములైన వివాహ కానుక ప్రస్తుత కానుక హాస్పిటల్ ఖర్చులు దాన సంస్కారాల ఖర్చులు వంటి తదితర స్కీములను ప్రభుత్వం బోర్డు అధికారులు కార్మికులకు అందకుండా చేస్తున్నారు అని అన్నారు. కార్మికులకు హెల్త్ టెస్టుల పేరుతో సిఎస్ఐ సంస్థకు 463 కోట్లు దోచుపెట్టారు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా దారిమళ్లిస్తూ కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 12 సవరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేపదకాలు అందించాలనీ డిమాండ్ చేశారు.అక్రమంగా భీమా కంపెనీలకు ఇచ్చిన 36 కోట్ల బోర్డులో జమ చేయాలి పెండింగ్లో ఉన్న క్లైయిమ్స్ కు నిధులు వెంటనే విడుదల చేయాలి రెన్యూవల్ కానీ 13 లక్షల మంది కార్మికుల బోర్డు కార్డులను యుద్ధ ప్రతిపాదన రెన్యువల్ చేయాలని లేకపోతే కార్మికులందరిని సవరించి పెద్ద ఎత్తున ఆందోళనలో పోరాటాల నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి సాయిబాబా, ఈశ్వర్ ,భూపతి రెడ్డి, శివరాజు ,లింగం, భూమయ్య ,రమేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


## షబ్బీర్ అలీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

మీ సేవ కేంద్రం మంజూరుకు కృషి చేయాలి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 20 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో మీ సేవ కేంద్రం మంజూరు కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ,గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రోద్ద రాజు తో కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, రైతులు, మహిళలు ఆయా సర్టిఫికెట్లు నమోదుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వం యూరియాను యాప్ ద్వారా అందిస్తుందని గ్రామంలో స్మార్ట్ ఫోన్ లేని రైతులు యూరియా నమోదుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి వివరించామన్నారు అనంతరం వార్డ్ సభ్యులు శివనూరి నర్సింలు, రొద్ద లావణ్య బాబు లతో కలిసి గ్రామ.

## శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముక్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ



**శ్రీశైలం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం, శ్రీశైలం నందు సాల మండపాలు నిర్మించాలని దేవస్థానం పాలకమండలి సమావేశం నందు ఏజండ రూపమున రెండుసార్లు ప్రవేశపెట్టినప్పుడు సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా రెండుసార్లు తిరస్కరించడం జరిగింది. ఎందుకనగా శ్రీశైలం దేవస్థానం నందు ముఖ్యంగా సౌచాలయాలు పూర్తిస్థాయిలో భక్తులకు అందుబాటులో లేవు, గనుక,అలాగే అధిక సంఖ్యలో భక్తులు వచ్చినప్పుడు ఇమ్యూనిటీ కాంప్లెక్స్ భక్తులకు అందుబాటులో లేవు గనుక మరియు భక్తులకు సరియిన క్యూ కాంప్లెక్స్ అందుబాటులో లేనందున సౌచాలయాలకు, పబ్లిక్ ఇమ్యూనిటీ కాంప్లెక్స్, క్యూ కాంప్లెక్స్ లను మొదటగా నిర్మించి తదుపరి సాల మండపాలు నిర్మిస్తే బాగుంటుందని, ఆ డబ్బును వృధా చేయకూడదు అన్న ఉద్దేశంతో మొదట ఈ మూడు అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్న సంకల్పంతో దానిని తిరస్కరించినప్పటికీ దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ప్రత్యేక శ్రద్ధతో గత నాలుగు నెలల నుండి సాల మండపాలు నిర్మించాలని తీవ్ర ఒత్తిడి చేసి తన అధికార విచక్షణతో బోర్డుకు సంబంధం లేకుండా నేరుగా టెండర్లు పిలవడం జరుగుచున్నది కనుకదీనిపైన మీరు సమగ్ర విచారణ జరిపి దానిని ప్రస్తుతానికి వాయిదా వేసి భక్తులకు అత్యవసరమైనటువంటి సౌచాలయాలకు, పబ్లిక్ ఇమ్యూనిటీ కాంప్లెక్స్, క్యూ కాంప్లెక్స్ లకు అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఈ డబ్బులను వాటికి ఖర్చుయ్యే విధంగా చూడగలరు. ఇవి పూర్తయిన తర్వాత సాల మండపాలు నిర్మిస్తే బాగుంటుందని ధర్మకర్తల మండలి యొక్క విన్నపము. అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి లేఖరాయడం జరిగిందని శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు

## జిల్లా పరిస్థితి నిధులతో మంచినీటిబోరుకు భూమి పూజ


రాష్ట్ర బీసీ సెల్ మాజీ డైరెక్టర్ “గాడి నాగమణి”



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 20 (అఖండ భూమి న్యూస్):** కంఠారంలో అడవి రాజులు బాబు ఆలయం వద్ద జిల్లా పరిషత్ నిధులతో నిర్మించనున్న మంచినీటి బోరును పనులకు రాష్ట్ర బీసీ సెల్ మాజీ డైరెక్టర్ గాడి నాగమణి సోమవారం భూమి పూజ నిర్వహించారు . 2 లక్షల రూపాయలు నిధులు మంచినీటి బోరుకు మంజూరు చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్రకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా వైఎస్ఆర్పీపి ఉపాధ్యక్షులు దాడి సత్యనారాయణ మాజీ సర్పంచ్ వేముల రమణ మాజీ ఉప సర్పంచ్ కాళ్ళ వనం బాబు పైన కృష్ణ పైల శివ బొడ్డు సత్యనారాయణ పెట్ల కుమార్ బంగారు గౌరీ రంగల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## చుట్టుబందలో మెడికల్ క్యాంపు నిర్వహించాలి

రాష్ట్ర జిసిసి మాజీ డైరెక్టర్ “దుచ్చరిచిట్టిబాబు”



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 20 (అఖండ భూమి న్యూస్):** మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, పచ్చకామర్ల తో అనేకమంది గిరిజనులు నరకయాతన చూస్తున్నారని కినపర్తి పంచాయతీ చుట్టూ బందలో అత్యవసరంగా మెడికల్ క్యాంపు నిర్వహించాలని రాష్ట్ర జిసిసి మాజీ డైరెక్టర్ దుచ్చరిచిట్టిబాబు అధికారులను కోరారు సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో చిట్టిబాబు మాట్లాడుతూ జూన్, జూలై మాసాల్లో అనేకమంది వివిధ వ్యాధుల బారిన పడి నర్సీపట్నం చింతపల్లి వంటి ప్రాంతాల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఇప్పటికీ గ్రామానికి చెందిన దుచ్చరి పెద్దబ్బాయి, పుత్తూరు ఉదయ్ కుమార్, సడ్డా మల్లేశ్వరరావు, లోత గోవింద్ కుమార్, లోత సింహాచలం ఇంకా అనేకమంది వివిధ రోగాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి చుట్టుబందులో మెడికల్ క్యాంపు నిర్వహించాలన్నారు అలాగే పంచాయతీలో పారిశుధ్య పనులు మెరుగుపరిచి బ్లీచింగ్ వంటివి పిచికారి చేయాలని ఆయన అధికారులనుకోరారు

## కొత్తూరు సెంటర్‌లో ఘనంగా ప్రపంచ మార్షల్ ఆర్ట్స్ దిగ్గజం బ్రూస్ లీ వర్ధంతి



**ఆలమూరు, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, కొత్తూరు సెంటర్ పాత రైస్ మిల్ వద్ద ప్రపంచ ప్రఖ్యాత మార్షల్ ఆర్ట్స్ దిగ్గజం బ్రూస్ లీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులు, మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు బ్రూస్ లీ చిత్రపటానికి పూలతో నివాళులర్పించి ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మార్షల్ ఆర్ట్స్ గ్రాండ్ మాస్టర్ డాక్టర్ టి. అబ్బులు మాట్లాడుతూ ప్రపంచానికి మార్షల్ ఆర్ట్స్ గొప్పతనాన్ని పరిచయం చేసిన మహానుభావుడు బ్రూస్ లీ అని,క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉంటే మనిషి ఎంతటి ఉన్నత శిఖరాలనైనా చేరుకోవచ్చని ఆయన జీవితం నిరూపించిందని, నేటి యువత బ్రూస్ లీని ఆదర్శంగా తీసుకొని శారీరక దృఢత్వంతో పాటు మంచి క్రమశిక్షణ, ధైర్యం, మానవతా విలువలను పెంపొందించుకోవాలని,మార్షల్ ఆర్ట్స్ కేవలం పోరాట విద్య కాదు--- ఆత్మరక్షణతో పాటు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే గొప్ప సాధన అని,బ్రూస్ లీ చూపిన మార్గం తరతరాల క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ 'షైనింగ్ స్టార్' అవార్డులతో మెరిసిన ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులు

ఎమ్మెల్యే సత్యప్రభ,జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం

బంగారు పతకం,ప్రశంసాపత్రం,రూ.20 వేల నగదు బహుమతి అందజేత



**ప్రత్తిపాడు, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన 2025-26 విద్యా సంవత్సర పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రదానం చేసే ప్రతిష్ఠాత్మక 'షైనింగ్ స్టార్ అవార్డులు' శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులను వరించాయి.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన శ్రీ ప్రతిభ విద్యాలయ (ఇంగ్లీష్ మీడియం) విద్యార్థులు పెచ్చెట్టి దేవి శ్రీ,బాతు ప్రసన్నకుమార్ ఈ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు.సోమవారం కాకినాడ టీటీడీ కళ్యాణ మండపంలో జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా,జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా వారికి బంగారు పతకం,ప్రశంసా పత్రం,రూ.20 వేల నగదు బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసం శేషారావు మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల,ఉపాధ్యాయుల అంకితభావం,తల్లిదండ్రుల సహకార ఫలితంగానే ఈ ఘన విజయం సాధ్యమైందన్నారు.భవిష్యత్తులోనూ నాణ్యమైన విద్యను అందిస్తూ మరింత మంది విద్యార్థులను రాష్ట్రస్థాయి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు శ్రీ ప్రతిభ విద్యాలయ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు

## సిఐ విద్యాసాగర్ తనయుడికి ఎస్పీ, ఎమ్మెల్యే అభినందనలు





**ఆలమూరు,జూలై 20(అఖండ భూమి న్యూస్):** ప్రతిష్టాత్మకంగా జరిగిన జేఈఈ మెయిన్స్ లో ఆలిండియావ1001 ర్యాంకు సాధించడమే గాక ఏపీ ఎంసెట్ లో 99 వ ర్యాంకు సాధించిన రావులపాలెం రూరల్ సిహెచ్ విద్యాసాగర్ తనయుడు రుచిత్ సాయికి అభినందనలు వెల్లువెత్తాయి. దేశంలోనే ప్రసిద్ధి చెందిన మద్రాస్ ఐఐటీలో సీటు దక్కించుకున్న సాయి ని సోమవారం పోలీస్ శాఖ ఉన్నతాధికారులు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు లు శాలువాలతో సత్కరించి అభినందించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, అడిషనల్ ఎస్పీ ఎమ్.మహేంద్ర, కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్ తదితరులు సాయిని అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ఆణిముత్యం లాంటి తనయుడు కలిగిన విద్యాసాగర్ కు కూడా వీరంతా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## మదర్ తెరిస్సా శైలజ బాయి యాసిన్ కలెక్టర్ విజయ సునీత, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ఇరవై వేల రూపాయలు చెక్కులు పంపిణీ





**యర్రగొండపాలెం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** షైనింగ్ స్టార్ అవార్డ్స్ 2026 మార్కాపురం జిల్లా, మార్కాపురం లోని బాయ్స్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం నందు యర్రగొండపాలెం లోని మథర్ తెరిస్సా ఒకేషనల్ కళాశాల లోని వి. శైలజా భాయి, యస్ కె .యాసిన్ వీరిద్దరికి ప్రకాశం జిల్లా కలెక్టర్ విజయ సునీత మేడమ్ మరియు కనిగిరి నియోజక వర్గ యమ్ .యల్.ఏ డా. ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ఇరవై వేల రూపాయలు చెక్కు మెడల్ మరియు ప్రశంసా పత్రముతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా విద్యా శాఖా అధికారులు కళాశాల ప్రిన్సిపాల్ డీ వి.ఇ.ఓ స్వరూప రాణి మేడమ్ , తల్లి దండ్రులు పాల్గొనడం జరిగింది. మథర్ తెరిస్సా ఒకేషనల్ లో చదివిన విద్యార్థులకు రక్షణ, క్రమ శిక్షణ, విద్యా నందు మంచి ఫలితాలు సాధించడం లోను, ర్యాంకులు సాధించడం లోను, ప్రభుత్వ ఉద్యోగాలు సాదించడం లోను ముందంజలో నడుస్తున్న మా సంస్థకు సహకరించిన ప్రతి ఒక్కరికి అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి మథర్ తెరిస్సా ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముద్రగడ సమాధి వద్ద సజ్జల నివాళులు

--కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి

--సమాజం కోసం జీవితాంతం పోరాడిన నాయకుడు ముద్రగడ


--వ్యక్తిత్వం,నిబద్ధత పలువురికి ఆదర్శప్రాయం

--పదవుల కోసం కాదు.. ప్రజల కోసం రాజకీయాలు

--జగన్ ఆశయాలతోనే 2024లో వైఎస్సార్‌సీపీలో చేరిక

--కాపు ఉద్యమానికి ముద్రగడ సేవలు చిరస్మరణీయం

--భారీగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు





**కిర్లంపూడి, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడిలో మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత స్వర్గీయ ముద్రగడ పద్మనాభం సమాధి వద్ద వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ముద్రగడ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి సంతాపం వ్యక్తం చేశారు.స్వర్గీయ ముద్రగడ పద్మనాభం తనయులు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు,బాలులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా సజ్జల మీడియాతో మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం వంటి మహోన్నత వ్యక్తిని రాష్ట్రం కోల్పోయిందన్నారు.ఆయన జీవితమంతా సమాజం కోసం,తాను నమ్మిన ప్రజల కోసం అంకితభావంతో పనిచేశారని పేర్కొన్నారు.ముద్రగడ వ్యక్తిత్వం,నిబద్ధత ఆదర్శప్రాయమని,పదవులు లేదా రాజకీయ ప్రయోజనాలను ఆశించకుండా ప్రజల కోసం పోరాడిన అరుదైన నాయకుడని కొనియాడారు.తనకు ముద్రగడతో వ్యక్తిగత పరిచయం తక్కువే అయినప్పటికీ,ఆయన జీవితం నుంచి ఎంతో నేర్చుకున్నానని చెప్పారు.పేదల సంక్షేమం,తాను విశ్వసించిన సిద్ధాంతాల కోసం జీవితాంతం కృషి చేశారని,రాజకీయాల్లో ఉన్నత పదవుల కోసం ఎప్పుడూ ప్రయత్నించలేదన్నారు.వైఎస్ జగన్ ఆశయాలు నచ్చడంతోనే 2024లో ముద్రగడ వైఎస్సార్‌సీపీలో చేరారని,జగన్ నాయకత్వంలో రాష్ట్రం ప్రజల జీవితం మెరుగుపడుతుందని ఆయన విశ్వసించారని తెలిపారు.మరోసారి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలనే లక్ష్యంతో చివరి వరకు పనిచేశారని చెప్పారు.కాపునాడు,కాపు ఉద్యమాల ద్వారా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలని ముద్రగడ ఆకాంక్షించారని, ఆ లక్ష్య సాధన కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ ఆయన ఆదర్శంగా నిలుస్తారని సజ్జల పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తోట నరసింహం,కురసాల కన్నబాబు,అంబటి రాంబాబు,జోగి రమేష్,చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, సాకే శైలజానాథ్, మాజీ ఎంపీలు వంగా గీతా విశ్వనాథ్, మార్గాని భరత్, మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, జక్కంపూడి రాజా,కాకినాడ కార్పొరేషన్ మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న,కుడా మాజీ చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి,నాయకులు వంగవీటి నరేంద్ర, తోట రాంజీ,తోట రామకృష్ణ,సత్తి సూర్యనారాయణరెడ్డి,ఒమ్మి రఘురామ్,కర్రి పాపారాయుడు తదితరులు పాల్గొని ముద్రగడకు ఘన నివాళులర్పించారు.

# నీట్ పరీక్షా పత్రం లీక్ కు బాధ్యత గా విద్యాశాఖ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

సోనమ్ వాంగ్ చుక్ నిరవధిక దీక్ష భగ్నం

ప్రజాస్వామ్యం పై దాడి......సిపిఎం



**దేవనకొండ, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** దేశంలో నీట్ పరీక్ష పత్రాలు వివిధ పరీక్ష పత్రాల లీక్ కు బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష ను భగ్నం చేసి అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య మీద దాడి అని నీట్ పరీక్ష పత్రాల లీకేజీకి బాధ్యుడైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీరశేఖర్ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ అఖిల భారత కమిటీ పిలుపు దేవనకొండ మండల కేంద్రంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ ,వాంగ్ చుక్ అక్రమ అరెస్టులను నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం పార్టీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యులు ముక్కెళ్ల అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీర శేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమస్య పరిష్కరించకుండా, ప్రజాస్వామ్యతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వాంగ్ చుక్ దీక్షను భగ్నం చేసి అరెస్ట్ చేయడం దారుణమని పేర్కొన్నారు ఈ సందర్భంగా బలవంతంగా హాస్పటల్ కు తరలించడం దీక్షను భగ్నం చేయడం అప్రజా స్వామిక మనీ ఆయన పేర్కొన్నారు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కాలంలో వంద సార్ల కు పైగా ఉన్నత చదువుల పరీక్ష ప్రశ్నాపత్రలు లీక్ కావడం దారుణమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే బడుగు బలహీన వర్గాల విద్యార్థులను చదువు దూరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని విమర్శించారు సీబీఎస్ఈ లో అవకతవకలు బిజెపి పాలిత రాష్ట్రంలో వరుసగా పేపర్ లీకేజీలు విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తున్నాయని పేర్కొన్నారు తీవ్ర మానసిక ఆవేదనతో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు ఇది ప్రభుత్వ హత్యలుగా ప్రజాస్వామ్యవాదులు పేర్కొంటున్నారని పేర్కొన్నారు బడా బాబులు కార్పొరేట్ శక్తులకు కోట్లకు కోట్లు ప్రజాధనాన్ని కట్టబెడుతు విద్యను కొంతమందికి ధారాధతం చేస్తుందని ఇది తీవ్ర ప్రమాదకరమైన విషయమైనా ఆయన విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని పేపర్ లీకేజీలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సూరి, నాయకులు మహేంద్ర,సి బజారి, కెపి రాముడు, శ్రీనివాసులు, వీరేంద్ర నాయుడు, రాము, రాయుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు గౌతు నాగు ల ముద్దుల మనవడి జన్మదిన వేడుక






**ఆలమూరు, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ పారిశ్రామికవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్, కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, ప్రముఖ రియల్టర్ గౌతు సుబ్రహ్మణ్యం(నాగు)ల ముద్దుల మనవడు, చల్లా సుధీర్ కుమార్, ఆశ దంపతుల తనయుడు జస్విక్ ప్రణయ్ తొలి జన్మదిన వేడుక ఆదివారం మండల కేంద్రం ఆలమూరులోని శ్రీ వినాయక కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు రాజకీయ, పారిశ్రామిక, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి,తణుకు వేదనిధి బ్యాంకు చైర్మెన్ గడుగొయ్యల వివేకానందస్వామి,మాజీ మంత్రి పినిపె విశ్వరూప్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రమణ్యం,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,అనపర్తి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ కుమార్ రెడ్డి, రామచంద్రపురం వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్, కాకినాడ డిసిసి బ్యాంకు చైర్మెన్ తుమ్మల బాబు, అమలాపురం మాజీ ఎంపి చింతా అనురాధ, మాజీ మంత్రులు వంగా గీత,చెల్లుబోయిన వేణు,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు,మాజీ ఎమ్మెల్యేలు వరుపుల సుబ్బారావు,రౌతు సూర్యప్రకాష్,జక్కంపూడి విజయలక్ష్మి,కాకినాడ డిసిసిబ్యాంకు మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు,తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి ఆకుల రామకృష్ణ,దవులూరి దొరబాబు,గిరజాల బాబు,నల్లా విష్ణు, కొలవల తాతాజీ,సలాది రామకృష్ణ,వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి,యనమల కృష్ణుడు, చెల్లబోయిన శ్రీనివాస్,గొల్లపల్లి డేవిడ్,నైనాల హరిశ్చంద్ర ప్రసాద్,వాసిరెడ్డి జెమిలి,ఎంపిపి పర్వత రాజబాబు,ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి,పిఠాపురం మున్సిపల్ చైర్మన్ గండేటి బాబి,అన్నవరం ట్రస్ట్ బోర్డు మెంబర్ పర్వతి సురేష్,రోడ్ డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ వెన్న శివ,బత్తుల సాయి, జెడ్పీటిసి గొల్లు దివానం,కొప్పన శివ, కౌన్సిలర్ గొవిందు,మాజీ ఎస్పీ పిట్టా సోమశేఖర్,మాజీ ఎడిషినల్ ఎస్పీ ప్రసన్న కుమార్, మాజీ ఎస్పీలు చిలక రామారావు,సత్యానందరావు, పసుపులేటి రామారావు,డిఎస్పీ సుంకర మురళీ మోహన్,సిఐలు సిహెచ్ విద్యాసాగర్,దొరరాజు, శేఖర్ బాబు, నాయక్,ఆలమూరు ఎస్సై జి నరేష్ ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని పలువురు రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు డాక్టర్ చల్ల ప్రభాకర్ రావు కుటుంబ సభ్యులను అభినందించి, జస్విక్ ప్రణయ్‌కు ఆశీస్సులు అందజేశారు. వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారి తొలి జన్మదినాన్ని కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అనంతరం అతిథులకు విందు ఏర్పాటు చేశారు. ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ వేడుకకు విచ్చేసిన అతిథులకు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కట్టమూరులో శాంతి కమిటీ ఏర్పాటు- సీఐ వైఆర్కే శ్రీనివాస్

శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దాపురం పోలీసుల చర్యలు



**పెద్దాపురం, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన పోలీసులు.. గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.పెద్దాపురం సీఐ వైఆర్కే శ్రీనివాస్,ఎస్సై యు వి పాపారావు,అడిషనల్ ఎస్సై నూకరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామంలో శాంతి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.గ్రామంలో ఎలాంటి వివాదాలు,గొడవలు చోటుచేసుకోకుండా ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పోలీసులు సూచించారు.శాంతి కమిటీ సభ్యులుగా దూళ్ళ నాగేంద్ర, మాదిరెడ్డి బాబులు,గంధం రాజా,కోరేటి సతీష్,గుమ్మళ్ల వీరభద్రరావు,చెన్నం వెంకన్నబాబు,మేడిద శ్రీనివాస్,పెట్ల వీరభద్రరావు,బోనాసు గంగాధర్,ఉప్పిటి బాలరాజు,చిక్కాల సాయి,ఎలుగుబంటి శివగంగాధర్, తుమ్మలపల్లి దుర్గ తదితరులను ఎంపిక చేశారు.గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా శాంతి కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని పోలీసులు కోరారు. ప్రజలంతా చట్టాన్ని గౌరవిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు.

## ద్రోణ స్కూల్ లోకేష్ కి షైనింగ్ స్టార్ అవార్డు

ద్రోణ స్కూల్ హెచ్‌ఎమ్ భాను ప్రకాష్, ఉపాధ్యాయ బృందం కృషి



**గోకవరం, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** కష్టపడితే ఏదైనా సాధించవచ్చని నిరూపించాడు గోకవరం ద్రోణ స్కూల్ విద్యార్థి దాసరి లోకేష్.. పదవ తరగతిలో 580 మార్కులు సాధించి షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్నాడు. వీటికి సంబందించిన వివరాలు హెచ్‌ఎమ్ భాను ప్రకాష్ తెలిపారు. 2 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ద్రోణ పాఠశాలలోనే దాసరి లోకేష్ విద్యాబ్యాసం చేసాడని, అద్భుతంగా చదువుతాడని తెలిపారు. తన ప్రతిభతో పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి రాజమండ్రిలో జరిగిన కార్యక్రమంలో షైనింగ్ స్టార్ అవార్డు ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నాడని తెలిపారు. లోకేష్ తల్లిదండ్రులు దాసరి భాగ్యలక్ష్మి, వెంకట నాగేశ్వరావు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజయంలో పాఠశాల హెచ్‌ఎమ్ భాను ప్రకాష్ ప్రోత్సాహం ఎంతో ఉందని విద్యార్థి లోకేష్ తెలిపాడు. అవార్డు పొందిన లోకేష్ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని, ద్రోణ స్కూల్ కు ఇది గర్వకారణమని అందరు కొనియాడారు.

## అస్సాగో ఇతనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం పత్రికల విలేకర్ల వారికి డబ్బులు అందజేతా




**గోకవరం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** పేపర్ లో రాకుండా వెలుగులోకి వచ్చిన విషయం. అస్సాగో ఇతనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అడ్డుకునే దిశగా ప్రజా సేకరణ జరిగింది. ఇదంతా ఒక బూటకంగా మారింది అని. అలాగే ఇలాంటివి పత్రికలో రాకుండా ఉండాలి అని మీడియా వాళ్ళకి. ఎంచుకుని డబ్బులు ఇచ్చారు అని. సమాచారం అందింది. దీనికి సంబంధించి అధికారులు స్పందించి తక్షణమే విచారణ చేపట్టాలని ప్రజలు అందరూ ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమ కారులను బంధించి. ప్రజా సేకరణ ఒక బూటకంగా అస్సాగో ఇతనాల్ ఫ్యాక్టరీ చేసింది. ఇదంతా ప్రభుత్వం దృష్టికి అలాగే నేషనల్ పొల్యూషన్ బోర్డు కి కంప్లైంట్ ఇవ్వాలి అని అలాగే అస్సాగో ఇతనాల్ ఫ్యాక్టరీ నుంచి వెలువడే దుర్వాసన వంటివి రావడం చాలా ఇబ్బంది గా ఉంది అని చుట్టు పక్కల గ్రామాల . ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అలాగే నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ కి కూడా ఆశ్రయిస్తున్నాం అని. ఇది ఇక్కడితో వదలశీ అని. ప్రజలు. అన్నారు. అలాగే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికీ తీసుకుని వెళ్లి. పొల్యూషన్ బోర్డు కి కంప్లైంట్ ఇవ్వాలీ అని. అలాగే. ప్రాణాలు పోయిన పర్వాలేదు అని ప్రజలు ను చిన్న చూపు చూస్తున్నారని. కంపెనీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదంతా కప్పి పుచ్చడానికి మీడియా నీ కూడా డబ్బుతో కొని. మా లాంటి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. రాజకీయ నాయకులు. ప్రజా ప్రతినిధులు. దీనికి సంబంధించి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు అందరూ ఆందోళన చేస్తున్నారు.

# సాంబయ్య సేవలు మరువలేనివి



**యర్రగొండపాలెం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ పేద ప్రజల సమస్యల కోసం ఎనలేని కృషి చేశారని, ఆయన సేవలు మరువలేనివని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అన్నారు. సోమవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో సాంబయ్య 12వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ సాంబయ్య 1961లో గంగపాలెంలో జన్మించి వారి కులవృత్తి అయిన వడ్రంగి, కుమ్మరి పని చేసుకుంటూ ప్రైవేటుగా కరెంటు పని నేర్చుకొని గ్రామంలో ఎవరికి అవసరమైన వారి పని చేస్తూ గ్రామంలో ప్రజలకు సహకరించుచూ గ్రామ వెల్ఫేర్ గా విద్యుత్ శాఖ వారు నియమించబడి అంచెలంచలుగా ఎదిగారన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ గా పనిచేస్తూ 2017లో మరణించాడు. సాంబయ్య సీపీఐ సభ్యునిగా చేరి గంగపాలెంలో పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు. పార్టీకి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారన్నారు. అయ్యగానపల్లి భూ పోరాటంలో ఎంతో సహకరించాలని అన్నారు. ఆయన పెద్ద కుమారుడు యరజర్ల మల్లికార్జున సీపీఐ కార్యకర్తలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సభలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, వై వెంకట శివయ్య, మహిళా నాయకురాలు గోరంట్ల రవణమ్మ, నాగమణి, ఎల్లయ్య, ముళ్ళ యోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో జరగబోయే జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి






**ఆత్మకూర్, శ్రీశైలం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో మరియు ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సహకారంతో జులై 23వ తేదీన ఆత్మకూరు లోని చీ= ఖఎఖ స్టేడియం హైస్కూల్ గ్రౌండ్ నందు జాబ్ మేళ నిర్వహించనున్నారు. 10 కంపెనీలతో, ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. దాదాపు 500o మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం.

అర్హతలు: 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, బీటెక్, పి. జి చదివిన నిరుద్యోగులు.: 23 /07 /26 అనగా గురువారం.

**స్థలం:** చీ= ఖఎఖ స్టేడియం, హైస్కూల్ గ్రౌండ్, ఆత్మకూరు.

**రిజిస్ట్రేషన్:** ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఖఅజూబఅఝఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్సైట్లో ముందస్తుగా నమోదు చేసుకోండి.

**మరిన్ని వివరాలకు :** 9951400588, 9154830286 లను సంప్రదించండి. శ్రీశైలంఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కార్యాలయం, . నుండిఈ ప్రకటన వెలువడింది ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు

## కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి,సమాధి వద్ద పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించిన జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్





**ఆలమూరు, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రివర్యులు ముద్రగడ పద్మనాభం. ఆ సందర్భంగా సోమవారం కాకినాడ జిల్లా కిర్లంపూడిలోని ముద్రగడ పద్మనాభం నివాసం వద్ద దివంగతనేత పద్మనాభం చిత్రపటానికి,సమాధి వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి,పద్మనాభం కుమారులు ముద్రగడ బాలు, ముద్రగడ గిరిబాబు ని, కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలిపి,ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్.కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మృతి కాపు జాతికి, బడుగు, బలహీన వర్గాలకు తీరని లోటని బండారు శ్రీనివాస్ అన్నారు.అనంతరం రాజమండ్రిలోని ముద్రగడ పద్మనాభం కుమార్తె జనసేన పార్టీ నాయకురాలు బార్లపూడి క్రాంతి ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆలమూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు సూరపురెడ్డి సత్య,పినపళ్ళ మాజీ సర్పంచ్ సంగీత సుభాష్,చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి,చింతలూరు, చొప్పెల్ల కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్లు నల్లా వెంకన్న,నాగిరెడ్డి వెంకటేశ్వరరావు,సలాది జేపీ,కొత్తపల్లి నగేష్,ఆత్రేయపురం రాజు పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ,కృషి,పట్టుదలే విజయానికి సోపనాలు

కలెక్టర్ విజయ సునీత

కలెక్టర్ చేతులు మీదుగా షైనింగ్ స్టార్ అవార్డ్ అందుకున్న బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని మెహతాబ్



**యర్రగొండపాలెం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** 2025-26 విద్యా సంవత్సరం కు షైనింగ్ స్టార్ అవార్డు ను మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత చేతులు మీదుగా బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని షేక్ మెహతాబ్ అందుకున్నారు.సోమవారం మార్కాపురం లోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మార్చిలో జరిగిన 10 వ తరగతి పరీక్షల్లో అత్యున్నత ప్రతిభను చూపిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది.లి ఈ సందర్భంగా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ కృషి ,పట్టుదల విజయానికి సోపానాలని,క్రమశిక్షణ, మంచి నడవడికతో చదువుతూ ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని విద్యార్థుల కు ఉపదేశించారు. మెహతాబ్ కు 20 వేల నగదు,ప్రశంసా పత్రం,మెడల్ కలెక్టర్ అందజేశారు కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాస్ కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గుంటూరు రీజినల్ జాయింట్ డైరెక్టర్ పి.లింగేశ్వర్ రెడ్డి మార్కాపురం జిల్లా విద్యాశాఖాధికారి యస్.సుబ్బారావు ఎర్రగొండపాలెం విద్యాశాఖాధికారులు పి.ఆంజనేయులు ,మల్లునాయక్ బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప ,విద్యార్థిని మెహతాబ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు




## గణపవరం బ్రాంచ్ బ్యాంక్ ఆఫ్ బరోడా 19వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట జూలై 20 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండలంలోని బ్యాంకు ఆఫ్ బరోడా గణపవరం బ్రాంచ్ 119వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ముందుగా బ్యాంకు ఆఫ్ బరోడా వ్యవస్థాపకుల చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులార్పించి, అనంతరం ఎన్నో సంవత్సరాలుగా ఖాతాదారుల మన్ననలు పొందుతూ, ఖాతాదారులకు, రైతులకు కావలసిన లోన్లు ఇస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సేవలందిస్తున్న బ్యాంకు యాజమాన్యాన్ని ప్రత్తిపాటి అభినందించి ఘనంగా సత్కరించారు... ఈ కార్యక్రమంలో గణపవరం గ్రామ టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, వలేటి హిమవంతరావు, టరిష్,కందుల రమణ తదితరులు పాల్గొన్నారు

# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు









**శ్రీశైలం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణార్థం పంచమఠాలలో విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

# నియంతృత్వ పోకడలపై సీపీఐ సమరశంఖం: ‘మార్పు కోసం - చలో ఢిల్లీ’ పిలుపు!

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వం

ప్రశ్నిస్తే కేసులా? ఇదేం పాలన?

కూటమి ప్రభుత్వంపై ఈశ్వరయ్య తీవ్ర ఆగ్రహం.



**చిలకలూరిపేట జులై 20 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల్లో వైఫల్యం చెందాయని గుజ్జల ఈశ్వరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అమరవీరుడు, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు సీఆర్ మోహన్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన ఆయన పార్టీ నాయకులతో కలసి సీపీఐ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బేటి పడవో.. బేటి బజావో అంటూ నినాదాలు ఇచ్చిన నరేంద్రమోడీ ప్రభుత్వ హాయంలో మహిళలపై కాదు.. పసి పిల్లలపై సైతం హత్యాచారాలు జరుగుతున్నాయని, హత్యాచారాలు చేసిన వ్యక్తులను బయటకు తెప్పించటానికి అనేక ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, వచ్చిన నరహంతకులకు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్నారని మండి పడ్డారు. మహిళలపై అత్యాచారాలు చేసేన వారికి బీజేపీ ప్రభుత్వం కాపాల కుక్కలా వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారని, ఉపాధి లేకుండా చేసి రోడ్డున పడవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని వివరించారు. పండించిన పంటకు మద్దతు ధర లేదని, స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అటకెక్కించారని ఆరోపించారు. ఎరువులు, పురుగుమందుల ధరలు పెరిగినా పట్టించుకోకుండా మౌన మునిగా చూస్తున్నారని పేర్కొన్నారు. ధర స్థిరీకరణ లేదని, అన్ని విధాలుగా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం గత రెండేళ్లలో అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేస్తూ, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను, ప్రభుత్వం వారికి మద్దతు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. అంతేకాక, ప్రభుత్వాన్ని విమర్శించే వారిపై కేసుల పేరుతో వేధింపులకు గురిచేస్తోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అభివృద్ధి ఎక్కడా చంద్రబాబు... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ కూటమి ప్రభుత్వం వచ్చినటువంటి ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెబుతున్నారని , కానీ ఆచరణలో చూస్తే ఈరోజు అలాంటి పరిస్థితి ఎక్కడా కూడా కనిపించడం లేదని ఈశ్వరయ్య వివరించారు. మూత పడుతున్న పరిశ్రమలను తెరిపించంటం గాని, నూతన పరిశ్రమల ఆవిష్కరణ గాని ఏ ఒక్కటి జరగలేదని, పైగా చెప్పినటువంటి వాగ్దానాలే పదే పదే వల్లె వేస్తున్నారే తప్ప ఆచరణలో సాధించిది ఏమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాలలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారని, రెండు సంవత్సరాల పండగ చేసుకుంటా తాము 23 లక్షల మందికి ఉద్యోగ కల్పన చేస్తామని చెప్పి చెప్పారని, 23 లక్షల మందికి ఎప్పుడు ఉద్యోగ కల్పన చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికీ ఎనిమిది లక్షల మందికి మీరు ఉద్యోగాలు ఇవ్వాలని నిలదీశారు. . మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారంటే దానికి జవాబు లేనటువంటి పరిస్థితి ఈరోజు కొనసాగుతుందన్నారు.

### రైతుల సమస్యలు గాలికి వదిలివేశారు...

ఒకవైపు రాయలసీమలో తీవ్రమైనటువంటి వర్షాభావ పరిస్థితి నెలకొని కనీసం వాళ్లకు ఏ పంట వేయాలనే దాని మీద కూడా దిక్కులేని పరిస్థితిలో ఈరోజు ఒకవైపున ఇబ్బంది పడతా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ కొన్ని పంటలు పడ్డాయని, ఈ ప్రాంతంలో మొక్కజొన్న , మిరప గాని పొగాకు రైతులు గాని లేదా ఆకుకూర రైతులు గాని అనేక రకాలైన రైతాంగం ఈరోజు గిట్టుబాటు ధర కోసం రోడ్డు ఎత్తి పోరాటాన్ని కొనసాగిస్తున్నారని వెల్లడించారు. కానీ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉత్తరాలు రాసి మా పని అయిపోయిందని భావిస్తున్నారని , రైతులు వారి యొక్క సమస్యలను పట్టించుకోకుండా గానికి వదిలేశారని విమర్శించారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే పొగాకు రైతులకు సంబంధించి రూ. 200 కొనుగోలు చేయాలని, ఎవరైనా కూడా సిండికేట్ గా ఏర్పడితే సిండికేట్ బద్దలు కొడతామని ఆదేశించారని, కానీ సాక్షాత్తు ముఖ్యమంత్రి చెప్పిన పొగాకు రైతుకు రూ. 200 రూపాయల కొనుగోలు చేసే వాళ్ళ లేక ఈరోజు పొగాకు రైతులు లబోదిబోమంటున్నారని గుర్తు చేశారు. తోతాపురి మామిడిపళ్లకు సంబంధించి ఆ రైతాంగాన్ని ఆదుకుంటామని చెప్పి చిత్తూరు జిల్లాలో ప్రకటించారని, కాని ఆ రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారని మండి పడ్డారు.

### ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తే కేసులా... ?

ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా ప్రభుత్వ పరిపాలన విధానాన్ని ఖండిస్తే వారందరి పైన కేసులు పెడతామని చెప్పి ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని వేయడం జరిగిందని, . తప్పులు గాని లేదా పరిపాలన విధానాల్లో లోపాలు గాని ఎవరు ఎత్తిచూప కూడదా అని ప్రశ్నించారు. ఇంతకంటే దారుణమైనటువంటి నియంతృత్వం మరొకటి ఉంటుందా అని ప్రశ్నించారు. యూట్యూబర్స్ , సోషల్ మీడియా యాక్టివిస్టులు ప్రభుత్వ విధానాలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఇదేం న్యాయం అని ప్రశ్నించారు. తిరుపతిలో పులవర్తి నాని ఎమ్మెల్యే జడ్జీ గురప్ప నాయుడు ను పట్టుకొని దూషనలకు పాల్పడ్డారని, అ చింతమనేని ప్రభాకర్ నేరుగా దాడులుకు పాల్పడితే ఏమైనా చర్యలు తీసుకున్నారా? అని ప్రశ్నించారు. ఇలాంటి అంశాలన్నీ బయటికి తెచ్చే ప్రశ్న రావణ్పై కేసులు పెట్టారని, ఊపా కేసు పెట్టి నాలుగు కేసుల్లో బెయిల్ వచ్చింది కాబట్టి ప్రభుత్వం .. ఊపా కేసు పెట్టి నిర్బంధించిందని చెప్పారు. అంటే ప్రశ్నించే గొంతుకల్లో ఊపా కేసులు పెట్టి మీరు జైల్లో నిర్బంధిస్తే ఉద్యమాలు ఆగుతాయి అనుకుంటే పొరపాటని హెచ్చరించారు. మీ నియంతృత్వం నిద్ర లేస్తే ప్రజాస్వామ్యం పారిపోతుందని, ప్రజాస్వామ్యం పారిపోయిన తర్వాత జరిగేది పరిపాలన కాదు విధ్వంసమని తెలిపారు.

### మార్పు కోసం సీపీఐ ..ఛలో ఢిల్లీ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, రాష్ట్రంలో జరుగుతున్న కుట్రలు, అవినీతిపై పోరాడేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సిద్ధమైందని ఈశ్వరయ్య తెలిపారు. “మార్పు కోసం సీపీఐ - చలో ఢిల్లీ” నినాదంతో సెప్టెంబర్ 1, 2026 న ఢిల్లీలోని చారిత్రాత్మక రామలీలా మైదానంలో భారీ బహిరంగ సభకు పిలుపునిచ్చిందని వివరించారు. ఇందులో భాగంగా ఆగస్టు 6 నుంచి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో పాదయాత్రలు నిర్వహించి, ప్రజలను చైతన్యపరుస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు సమావేశంలో పాల్గొన్న సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ మహిళా బిల్లు పేరుతో కేంద్ర ప్రభుత్వం మహిళలకు వంచించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎటువంటి షరతులు లేని మహిళా బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ తరపున తాము ఈ ఆందోళనలకు మద్దతు తెలుపుతున్నామని, సోనం వాంగ్చుక్ దీక్షను విచ్ఛిన్నం చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ మారుతీ వరప్రసాద్, సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ సుభాని, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ, ఆరేటి రామారావు,సిపిఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల,ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, వేలూరు గ్రామ సిపిఐ కార్యదర్శి ఏలిక శ్రీనివాసరావు, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి చంద్ర కొండలరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు యం నాగేశ్వరావు,మాజీ సర్పంచ్ బొంత తిరుపతయ్య,బొంత నాసర్, చౌటుపల్లి నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి మల్లిఖార్జున్ బొంత పృథ్వి, బొల్లి ముంత కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వలస ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలి,ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆలమూరు, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో వలస వెళ్లిన ఓటర్ల వివరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పార్టీ నాయకులకు, బీఎల్ఏలకు సూచించారు. ఆలమూరు మండలంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన ఎస్ఐఆర్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, గుర్తుతెలియని ఓట్లు, ఇతర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న బూత్ ఏజెంట్లు, కార్యకర్తలు సంస్థకు వెన్నెముకలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వారి సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, వారికి అవసరమైన సమయంలో అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ఓటర్ల హక్కులను పరిరక్షించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో మీడియాపై ఆంక్షలు సరికాదు : నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ శ్రీశైలం మండల అధ్యక్షులు వేశపోగు కమలాకర్



**శ్రీశైలం అఖండ భూమి న్యూస్,20:** ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన శ్రీశైల దేవస్థాన అధికారులు ఆలయంలోకి వెళ్లకూడదంటూ మీడియాపై ఆంక్షలు విధించడం సరికాదని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ శ్రీశైలం మండల అధ్యక్షులు వేశపోగు కమలాకర్ అన్నారు. సోమవారం సున్నిపెంట లోని పాత మార్కెట్ వద్ద నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ శ్రీశైలం మండల అధ్యక్షులు వేశపోగు కమలాకర్, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి ప్రసన్న, కోశాధికారి యలమంటి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. దేవస్థానం అధికారులు మీడియాపై పెట్టిన ఆంక్షలపై పునరాలోచించుకోవాలని కోరారు. దినదినాభివృద్ధి చెందుతున్న శ్రీశైల క్షేత్రంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని, అలాంటి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు ఆలయంలోకి వెళ్లకూడదంటూ ఆంక్షలు విధించటం ఏమిటని వారు ప్రశ్నించారు. భక్తుల కు , దేవస్థానానికి వారధిగా ఉంటూ నిత్యం భక్తుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న మీడియాపై దేవస్థానం అధికారులు చిన్నచూపు చూడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియాపై పక్షపాత ధోరణి వ్యవహరించడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. ఇప్పటికైన దేవాదాయ శాఖ అధికారులు స్పందించి శ్రీశైల దేవస్థానంలో మీడియాపై షరతులు విధించటం ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ శ్రీశైలం మండల ఉప కార్యదర్శి జవ్వాజి చిన్న బాబు, దర్శనం రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# నీట్ పేపర్ లీకేజీ: కేంద్ర మంత్రితో పాటు ప్రధాని కూడా రాజీనామా చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య

ప్రధాని మోడీ మౌనంపై తీవ్ర విమర్శలు

సోనం వాంగ్‌చుక్ ఆందోళనకు సీపీఐ సంఘీభావం

చిలకలూరిపేట జాతీయ రహదారిపై ఆందోళన






**చిలకలూరిపేట జులై 20 (అఖండ భూమి న్యూస్):** విద్యారంగ సంస్కరణలు చేపట్టి, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయించకపోతే దేశంలో పెను మార్పులు వస్తాయని, ఇందుకు ప్రధాని నరేంద్రమోడీ కూడా నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య అన్నారు. నీట్ పరీక్షా ఫలితాల లీకేజీకు సంబంధించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ సోమవారం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ముందుగా సీపీఐ కార్యాలయం నుంచి ర్యాలీగా జాతీయ రహదారికి చేరుకొని మానవ హారంగా ఏర్పడ్డారు. వాహనాల రాకపోకలను నిలిపివేశారు. కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని, బీజేపీ ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈశ్వరయ్య మాట్లాడుతూ ఢిల్లీలో సోనం వాంగ్ చూక్ దాదాపు 19 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని, ఆయన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 12 ఏళ్లలో 29 సార్లు పేపర్ లీక్ అవ్వడం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ తరపున తాము ఈ ఆందోళనలకు మద్దతు తెలుపుతున్నామని, సోనం వాంగ్ చూక్ దీక్షను విచ్ఛిన్నం చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు.సోనం వాంగ్‌చుక్ ఒక గొప్ప శాస్త్రవేత్త, అధ్యాపకుడు మరియు దేశం కోసం ఎంతో సేవ చేసిన వ్యక్తి అని కొనియాడుతూ, ఆయన చేస్తున్న దీక్షను విచ్ఛిన్నం చేయాలని చూడటం దుర్మార్గమని పేర్కొన్నారు.వాంగ్‌చుక్ విద్యారంగంలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని, విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తున్నారని ఈశ్వరయ్య వివరించారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న కుంభకోణాలను మరియు విద్యార్థుల భవితవ్యాన్ని పణంగా పెడుతున్న విధానాలను అడ్డుకోవాలని కోరుతూ, వాంగ్‌చుక్ ఆందోళనలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ప్రధాని మోడీ మౌనాన్ని ఒక వ్యూహంగా మార్చుకున్నారని వెల్లడించారు. దేశంలో ఎటువంటి పరిస్థితులు వాటిల్లినా మౌనాన్ని ఆశ్రయించటం అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఆర్థిక అస్థిరత్వం పెరిగినా, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, రామాలయంలో రూ. 200 కోట్ల అవినీతి జరిగినా, మణిపూర్‌లో మారణ హోమం జరుగుతున్నా మౌనం ఆశ్రయించటం సమర్థనీయం కాదన్నారు. వెంటనే విద్యారంగ సంస్కరణలు ప్రవేశపెట్టాలని, వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తున్న అంశాలను పరిష్కరించాలని ,నీట్ పరీక్షా పత్రాలను లీక్ కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రిని రాజీనామా చేయించాలని, ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ సుభాని, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ, ఆరేటి రామారావు,ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, సిపిఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, వేలూరు గ్రామ కార్యదర్శి ఎలుక శ్రీనివాసరావు, బొంత నాసర్,ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి మల్లిఖార్జున్ బొంత పృధ్వి, చౌటుపల్లి నాగేశ్వరరావు, చంద్ర కొండలరావు, బొంత చైతన్య, బొల్లిమంత కృష్ణతదితరులు పాల్గొన్నారు.

# కూటమి విచ్ఛిన్నమే లక్ష్యంగా జగన్ సాగిస్తున్న విధ్వంస రాజకీయాల్ని సమర్థంగా తిప్పికొట్టాలి

'స్థానిక' సమరంలో మూడుపార్టీల విజయమే..

వైసీపీ విషప్రచారానికి అసలైన విరుగుడు

నిబద్ధత, నిజాయితీ, నిష్పక్షపాతమైన

రాజకీయాలతో ప్రజానాయకుడిగా ఎదిగిన మన

అధినేతే మనందరికీ ఆదర్శం కావాలి

విధ్వంస రాజకీయాలు చేసినందునే ప్రజలు


వైసీపీకి బుద్ధి చెప్పారు.

కక్ష సాధింపులకు పాల్పడితే... జగన్ కు మనకు

తేడా ఏముంటుంది

టీడీపీ శిక్షణా తరగతుల్లో యూనిట్ ఇన్

ఛార్జులకు ప్రత్తిపాటి దిశానిర్దేశం





**చిలకలూరిపేట జూలై 20 (అఖండ భూమి న్యూస్):** కూటమి ఐక్యతను విచ్ఛిన్నం చేసి, రాష్ట్రాభివృద్ధిని అడ్డుకొని తన విధ్వంస రాజకీయాలతో ప్రజల్ని దోచుకోవాలన్నదే జగన్ లక్ష్యమని, గొడ్డలిపార్టీ విషప్రచారాలను సమర్థంగా తిప్పికొట్టి, స్థానిక ఎన్నికల్లో మరోసారి తిరుగులేని ప్రజావిజయాన్ని సొంతం చేసుకోవాలని టీడీపీ జోనల్ కోఆర్డినేటర్, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం ఆయన మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ యూనిట్ ఇన్ ఛార్జుల శిక్షణా తరగతుల్లో మాట్లాడారు. తొలుత ఇన్ ఛార్జులను పరిచయం చేసుకున్న ప్రత్తిపాటి.. వారిని పేరుపేరునా పలకరించారు. అనంతరం కూటమిపార్టీల ఐక్యత, దానివల్ల రాష్ట్రానికి, ప్రజలకు కలిగే ప్రయోజనాలను వారికి వివరించారు. స్థానిక ఎన్నికల్లో కూటమిపార్టీల విజయంతో ఏపీకి ఎనలేని ప్రయోజనాలు చేకూరతాయన్నారు.

**విధ్వంసాన్ని నమ్ముకున్నందునే ప్రజలు వైసీపీకి బుద్ధిచెప్పారు..**

పార్టీ శ్రేణులు ఎలాంటి అసమ్మతి, అసంతృప్తికి తావు లేకుండా రాష్ట్రాన్ని, ప్రజల్ని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలన్న ప్రత్తిపాటి.. విధ్వంసాన్ని నమ్ముకొని, విద్వేషాల్ని రెచ్చగొట్టినందునే ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పారనే వాస్తవాన్ని శ్రేణులు గ్రహించాలన్నారు. జగన్ మాదిరే అధికారం కోసం గొడ్డలిని, ఫ్యాక్షన్ రాజకీయాల్ని, కక్షసాధింపుల్ని నమ్ముకుంటే.. వైసీకికి, కూటమికి తేడా ఏముంటుందన్న ప్రత్తిపాటి. ప్రజలు ఐదేళ్లు జగన్ సాగించిన అరాచకాలకు ఎలా చెక్ పెట్టారో గ్రహించాలన్నారు. జగన్ ప్రజలకు, రాష్ట్రానికి చేసిన నష్టాన్ని పూడ్చటానికి, భావితరాలకు ఉజ్వల భవిష్యత్ అందించడానికి మన నాయకుడు రేయింబవళ్లు శ్రమిస్తున్నాడన్నారు. యువనేత లోకేశ్ సమర్థత, వినూత్నఆలోచనలు రాష్ట్రాన్ని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చాయన్నారు. ఇతర రాష్ట్రాలు అసూయపడేలా లోకేశ్ పెట్టుబడుల ఆకర్షణలో మిసైల్ కంటే వేగంగా దూసుకెళ్తున్నాడనే వాస్తవాన్ని పార్టీశ్రేణులు గ్రహించాలన్నారు. నిబద్ధత, నిజాయితీ, నిష్పక్షపాతంతో నిజమైన రాజకీయ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్న అధినేత చంద్రబాబునాయుడిని ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

**'స్థానిక' సమరంలో కూటమి విజయమే.. వైసీపీ విషప్రచారాలకు అసలైన విరుగుడు**

త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లోకూటమి పార్టీలతో టీడీపీ శ్రేణులు గతంలో కంటే మెరుగ్గా సమన్వయం చేసుకోవాలని, మూడుపార్టీల ఐక్యతతో ప్రజలు అందించే విజయమే వైసీపీ విషప్రచారానికి అసలైన విరుగుడు అని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. మూడుపార్టీల మధ్య అగ్గిరాజేసి, ఆ మంటల్లో చలికాచుకోవడానికి, జగన్ రోజుకో కొత్త కుట్రకు తెరలేపుతున్నాడని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమర్థవంతంగా వైసీపీ కుట్రలను తిప్పికొట్టడం వల్లే ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారన్నారు. పెట్టుబడిదారుల్ని తన్ని తరిమేసిన జగన్.. సొంత రాష్ట్రాన్ని నాశనం చేసి, పొరుగురాష్ట్రాలను బాగుచేశాడని, దానికి ప్రత్యక్ష ఉదాహరణ అమర్ రాజా సంస్థే అని ప్రత్తిపాటి చెప్పారు. అమర్ రాజా సంస్థ టీడీపీ ఎంపీదన్న ఒకే ఒక్క కారణంతో జగన్ దాన్నిరాష్ట్రం నుంచి తరిమేసి, దాదాపు 5 వేలమందికి ఉపాధి లేకుండా చేశాడన్నారు. జగన్ దుర్మార్గాలు కళ్లారా చూసిన ప్రజలు ఎప్పటికీ వైసీపీ మాయలో పడరని, నిరంతర అభివృద్ధి, పారదర్శక సంక్షేమంతో ప్రజలు కూటమి పార్టీలను గుండెల్లో పెట్టుకుంటారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# గిరిజనులపై వైయస్సార్సీపీ ది కపట ప్రేమ!

గిరిజనుల హక్కులపై వైసీపీ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ జిసిసి

చైర్మన్ "ఎం వివి ప్రసాద్"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 20 (అఖండ భూమి న్యూస్):** గిరిజనుల హక్కులు, గిరిజన యువత ఉద్యోగాల అంశం రాజకీయ విమర్శలకు, చౌకబారు ఆరోపణలకు సంబంధించినది కాదని. ఇది వేలాది గిరిజన కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అత్యంత సున్నితమైన అంశం. ఇలాంటి విషయాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించడం, చరిత్రను వక్రీకరించడం ఏ రాజకీయ పార్టీకి తగదని రాష్ట్ర టిడిపి కార్యదర్శి జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ పేర్కొన్నారు. నేడు కొందరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని. వారికి చరిత్ర తెలియకపోతే తెలుసుకోవాలి, అంతేకానీ తెలిసి కూడా వాస్తవాలను వక్రీకరిస్తే గిరిజన సమాజానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిపైనే ఉంటుందన్నారు. గిరిజన ప్రాంతాల్లో స్థానిక గిరిజన యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రక్షణ కల్పించాలనే దృఢ సంకల్పంతో 1986 నవంబర్ 5న స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రభుత్వం జీవో. ఎంఎస్ . నంబర్.275ను తీసుకొచ్చిందని. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాల్లో ఇది ఒకటి అన్నారు అనంతరం అమలులో తలెత్తిన చట్టపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని, 2000 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం జీవో. ఎంఎస్. నంబర్.3ను అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. షెడ్యూల్డ్ ఏరియాల్లో స్థానిక గిరిజనుల ఉద్యోగ హక్కులను మరింత బలోపేతం చేయడమే ఈ జీవో ప్రధాన ఉద్దేశ్యం. అని పేర్కొన్నారు అయితే ఈ జీవోపై న్యాయపరమైన వివాదాలు కొనసాగి, చివరకు 2020 ఏప్రిల్ 22న భారత సుప్రీంకోర్టు షెడ్యూల్డ్ ఏరియాల్లో 100 శాతం రిజర్వేషన్ రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని పేర్కొంటూ జీవో. ఎమ్మెస్. నంబర్.3 అమలును రద్దు చేసిందని గుర్తు చేశారు.

**ఇక్కడ ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన ప్రశ్న ఒక్కటేనని**

2020లో సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత గత వైసీపీ పార్టీ రాష్ట్రంలో అధికారంలో కొనసాగిందని.ఆ కాలంలో గిరిజన యువత ఉద్యోగ హక్కులను రక్షించేందుకు రాజ్యాంగబద్ధమైన ప్రత్యామ్నాయాన్ని రూపొందించడానికి ఎలాంటి స్పష్టమైన ఫలితాన్ని సాధించింది? కేంద్ర ప్రభుత్వంతో ఎన్ని దఫాలు చర్చలు జరిపింది? గిరిజనులకు శాశ్వత పరిష్కారం తీసుకురావడానికి ఎలాంటి చట్టపరమైన చర్యలు చేపట్టింది? ఈ ప్రశ్నలకు నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో ప్రజలకు కనిపించే ఫలితాన్ని ఇవ్వలేకపోయిన వారు, నేడు అధికారాన్ని కోల్పోయిన తర్వాత గిరిజనుల పేరుతో తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేయడం రాజకీయ అవకాశవాదం తప్ప మరొకటి కాదని హిత బోధ చేశారు గిరిజనుల ఉద్యోగ హక్కుల కోసం చట్టపరమైన చర్యలు ప్రారంభించింది తెలుగుదేశం పార్టీ. జీవో. ఎమ్మెస్. నంబర్.275 తీసుకొచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమే. అనంతరం జీవో. ఎమ్మెస్. నంబర్.3 ద్వారా గిరిజనుల ఉద్యోగ రక్షణకు మరింత బలమైన విధానాన్ని తీసుకొచ్చింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే. ఈ చారిత్రక వాస్తవాలను ఎవరూ మార్చ లేరన్నారు. అయితే మా ఉద్దేశం కేవలం రాజకీయ విమర్శలు చేయడం మాత్రమే కాదు. గిరిజన యువత భవిష్యత్తును కాపాడటం, గిరిజనుల రాజ్యాంగబద్ధమైన హక్కులను పరిరక్షించడమే మా ప్రధాన బాధ్యత అని. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో గిరిజన యువతకు న్యాయం జరిగేలా రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన శాశ్వత పరిష్కారం రావాల్సిన అవసరం ఉంది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ నిపుణులు, రాజ్యాంగ నిపుణులు, గిరిజన మేధావులు, గిరిజన పెద్దలు మరియు సంబంధిత వర్గాలతో చర్చలు జరుపుతున్నట్లు మాకు తెలిసిందని ఈ ప్రక్రియను మేము హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాము. అని అన్నారు గిరిజన సమాజం తరపున ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి మరింత బలంగా తీసుకెళ్తామని. గిరిజన పెద్దలు, గిరిజన మేధావులు, ప్రజాప్రతినిధులు, యువత అభిప్రాయాలను ప్రభుత్వానికి సమగ్రంగా తెలియజేసి, గిరిజనుల ఉద్యోగ హక్కులు, రాజ్యాంగబద్ధమైన రక్షణ ఏ విధంగానూ దెబ్బతినకుండా, సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా శాశ్వత చట్టపరమైన పరిష్కారం తీసుకురావాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తామని తెలిపారు గిరిజనుల సంక్షేమం, ఉద్యోగ హక్కులు, రాజ్యాంగబద్ధమైన రక్షణ విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతి సానుకూల నిర్ణయానికి మా సంపూర్ణ సహకారం ఉంటుందని రాజకీయాలకు అతీతంగా గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు గిరిజనుల హక్కులను కాపాడటం మా బాధ్యత... గిరిజన యువత భవిష్యత్తును రక్షించడం మా కర్తవ్యం... అదే లక్ష్యంతో మేము ప్రభుత్వంతో కలిసి నిర్మాణాత్మకంగా పనిచేస్తూ గిరిజన సమాజానికి న్యాయం జరిగే వరకు మా ప్రయత్నాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు

## ప్రమాదాల నివారణకు పోలీసులు చొరవ

ఎస్సై. వై. తారకేశ్వరరావు





**నాతవరం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం నాతవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ములగపూడి బెన్న వరం గ్రామపంచాయతీ బెన్న వరం గ్రామం మెయిన్ రోడ్డు నర్సీపట్నం... తుని ప్రధాన రహదారి పై నిత్యం డ్రైనేజీ నీరు నేరుగా రోడ్డుపై ప్రవహించడం వల్ల గుంతలు ఏర్పడి తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు వారి సిబ్బంది కలసి తక్షణం రక్షణ చర్యలు చేపట్టారు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం పోలీసులు సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి కి సమాచారం అందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సమస్య కొనసాగుతుండడంతో ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పోలీస్ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిమెంటు ఇసుక కాంక్రీట్ సామాగ్రి ఉపయోగించి రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చివేశారు అలాగే డ్రైనేజీ నీరు రహదారి పైకి ప్రవహించకుండా జెసిబి సహాయంతో రోడ్డుకు ప్రక్కన కాలువను తవ్వి నీరు భూములోకి ఇంకిపోయే విధంగా ఒక అడుగు గుంతను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పేటలో ఘనంగా 'ఛాత్రోన్ కి గూంజ్' కార్యక్రమం





**చిలకలూరిపేట జూలై 20 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని శ్రీ చుండి రంగనాయకులు డిగ్రీ కళాశాలలో యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యూఐ. ఆధ్వర్యంలో 'ఛాత్రోన్ కి గూంజ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేశ నిర్మాణంలో యువత పోషించాల్సిన కీలక పాత్ర, ప్రస్తుత విద్యా వ్యవస్థలోని సమస్యలు, విద్యా ప్రమాణాల పెంపు, ఉపాధి అవకాశాలు, రాజ్యాంగ విలువల పరిరక్షణ వంటి సమకాలీన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

**విద్యార్థులే దేశ భవిష్యత్తు**

ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజ హితమే లక్ష్యంగా తమ ప్రతిభను మెరుగుపరుచుకుంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల గొంతుకను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే వేదికగా 'ఛాత్రోన్ కి గూంజ్' కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పలు అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కళాశాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యతతో పనులు పూర్తి చేయాలి-ఎంపీపీ తోట రవి,తోట గాంధీ

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృషితో రహదారి అభివృద్ధి పనులు

వీరవరం-రామవరం రహదారి పనుల పరిశీలన



**కిర్లంపూడి, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట ఎమ్మెల్యే,టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ,కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కృషితో నిర్మాణంలో ఉన్న వీరవరం-రామవరం రహదారి పనులను కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షులు తోట గాంధీ పరిశీలించారు.రహదారి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన వారు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ ఈఈ రాఘవరావు,ఏఈ ప్రసాద్ పనుల వివరాలను వివరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి,వీరవరంసొసైటీ అధ్యక్షులు తోట గాంధీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామాలను పట్టణాలతో అనుసంధానం చేసే రహదారుల నిర్మాణం ద్వారా ఆర్థిక అభివృద్ధి వేగవంతమవుతుందని పేర్కొన్నారు.రహదారులు అందుబాటులోకి రావడం వల్ల రైతులు, వ్యాపారులు, విద్యార్థులకు ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపడం కూటమి ప్రభుత్వ అభివృద్ధి విధానమని స్పష్టం చేశారు.

## జీవో 396 రద్దు చేయాలంటూ డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్

జూలై 30 వరకు కొనసాగనున్న నిరసన



**చిలకలూరిపేట జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చిలకలూరిపేట దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు నిరసన బాట పట్టారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జూలై 20 నుంచి పెన్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు.

**ప్రజల ఆస్తులకు ముప్పు**

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్ల కోశాధికారి ఏ. సత్యనారాయణ మాట్లాడుతూ.. ఆర్ఎస్కే సేవా కేంద్రాల ద్వారా ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిర్వహించడం వల్ల ప్రజల భూములు, ఆస్తులకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఉపాధిని దెబ్బతీసే, ప్రజల ఆస్తులకు భద్రత లేని జీవో 396ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

**నిరసనలతో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు**

రాష్ట్రవ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్లు విధులకు దూరంగా ఉండటంతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఆటంకం ఏర్పడుతోంది. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన ఈ ఉద్యమానికి అందరూ సహకరించాలని చిలకలూరిపేట దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్ల సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది.

## కాకరపాడు కొయ్యూరు తారు రోడ్డుకు భూమి పూజ

ఎంపీపీ "బడుగు రమేష్ బాబు""రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎం వి వి ప్రసాద్"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 20 (అఖండ భూమి న్యూస్):** అనేక ఏళ్లుగా అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్న కాకరపాడు నుండి కొయ్యూరు వరకు తారు రోడ్డు నిర్మించేందుకు ఎంపీపీ బడుగు రమేష్ బాబు రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ ఎం వి వి ప్రసాద్ సంయుక్తంగా సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు, ప్రసాద్ మాట్లాడుతూ అనేక ఏళ్లుగా గోతులుతో దర్శనమిస్తున్న రహదారిలో ప్రయాణికులు ప్రయాణించేందుకు అనేక ఇబ్బందులకు గురయ్యారని ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల 10 లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేయడంతో నూతన రోడ్డుకు మోక్షం కలిగినట్లు అయిందని వారు తెలిపారు. రహదారి నిర్మించే కాంట్రాక్టర్ నాణ్యతగా రోడ్డు నిర్మించడంతోపాటు. ఎంపీడీవో , ఐసిడిఎస్, గిరిజన భవనం వెళ్లే రహదారులను కలుపుతూ రోడ్డు నిర్మించాలని సూచించారు. అనంతరం ఆర్ అండ్ బి జేఈ జయరాజు మాట్లాడుతూ రహదారి నిర్మాణం తో పాటు ఐటీడీఏ కాలనీ సమీపంలోనూ జిసిసి పెట్రోల్ బంకు వద్ద కలవర్టులు కూడా నిర్మించడం జరుగుతుందని తెలిపారు. సాధ్యమైనంతవరకు పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కాకూరు చంద్రరావు, మేడిపోయిన చిన్న, మాజీ సర్పంచ్ లు మాకాడ బాలరాజు, పీటా సింహాచలం, మాజీ ఎంపీటీసీ బుద్ధరాజు శివరామరాజు, టిడిపి నాయకులు కురుజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

మంగళవారం 21-07-2026

# రోడ్డు ఆక్రమణలు పరిశీలించిన ఆలమూరు ఎంపీడీవో ఎ. రాజు



**ఆలమూరు,జూలై 20(అఖండ భూమి న్యూస్):**రెండు జిల్లాల సరిహద్దుగా ఉండి ఆక్రమణలకు గురైన ఆలమూరు మండలం మడికి శివారు మల్లావానితోట జిల్లా పరిషత్ రోడ్డును సోమవారం ఆ గ్రామ ప్రత్యేక అధికారి, ఆలమూరు ఎంపీడీవో ఎ. రాజు పరిశీలించారు. కడియం-ఆలమూరు మండలాలకు సరిహద్దు ప్రాంతమైన ఇక్కడ 39 సెంట్లు నీరు పోయేందుకు ప్రభుత్వం స్థలం ఉండేది. దాన్ని పూర్తిగా కబ్జా చేసి ఇల్లు నిర్మించుకుని నీరు పోవడానికి దారి లేకుండా చేశారు. దీంతో కడియం మండలం పొట్టిలంకతో పాటు మల్లవానితోట, మడికి, నాగులపేట ప్రాంతాల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరం ఏర్పడుతుంది. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి పొట్టిలంక ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఇక్కడ లక్షలాది రూపాయలతో 2018లో సిమెంట్ రోడ్డును నిర్మించారు. కాని మోకాలు లోతు నీరు అక్కడ ఉండిపోతుంది.ఆ రోడ్డును ఆక్రమణదారులు రౌండప్ చేయడంతో చుక్క నీరు పోయే మార్గం లేక ఇక్కడ దారుణమైన పరిస్థితి నెలకొంది. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆలమూరు ఎంపీడీవో స్పందించి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పూర్తిగా ఆక్రమణకు గురైన స్థలాన్ని సర్వే చేసి అవన్నీ ఖాళీ చేయించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి వెంకటరత్నం, విఆర్ఓ డి సుదర్శన్ బాబు, విలేజ్ సర్వేయర్ మౌనిక తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా ఇక్కడ ఆక్రమణలతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పొట్టిలంక కూటమి నాయకులు రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దృష్టికి తీసుకెళ్లారు. అవసరమైతే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఆ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఆ నాయకులు తెలిపారు. ఖాళీ స్థలాలు ఎక్కడున్నా ఆక్రమించుకోవడం సహజం. కాని దానివల్ల ఇబ్బందులు లేకుండా ఉంటే పెద్ద సమస్య కాదు. కాని ప్రజలకు ఇబ్బందులు పడేలా రోడ్డును ఇంత దారుణంగా ఆక్రమించుకుంటే అసలకే ముప్పు వచ్చింది.

# నాన్న ఆశయం నెరవేర్చిన మునిపాటి మహేష్
# జాతీయ స్థాయి న్యాయవాద పరీక్షలో ఉత్తీర్ణత

**శ్రీశైలం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** న్యాయవాద వృత్తిలో అడుగుపెట్టాలంటే తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సిన ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ నిర్వహించిన అఖిల భారత న్యాయవాదుల అర్హత పరీక్షలో శ్రీశైలంకు చెందిన మునిపాటి మహేష్ విజయం సాధించి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు మునిపాటి చిన్న మారెన్న కుమారుడైన మహేష్, న్యాయ విద్యను పూర్తి చేసి క్రమశిక్షణ, పట్టుదలతో ఈ జాతీయ స్థాయి పరీక్షలో అర్హత సాధించారు.ఇటీవల విడుదలైన ఫలితాల్లో మహేష్ పేరు ఉత్తీర్ణుల జాబితాలో ఉండటంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అధ్యాపకులు, సహచర విద్యార్థుల్లో ఆనందం వ్యక్తమైంది.ఈ సందర్భంగా మునిపాటి మహేష్ మాట్లాడుతూ, నాన్నగారి కోరిక మేరకే నేను న్యాయవాద వృత్తిని ఎంచుకున్నాను. ఈ లక్ష్యం కోసం బాగా చదివాను, కష్టపడ్డాను. చిన్నప్పటి నుంచి నాన్న చెప్పిన మాటలే నాకు స్ఫూర్తి. ఫలితం వచ్చినప్పటి నుంచి అమ్మానాన్న చాలా సంతోషంగా ఉన్నారు. వారి ఆశీర్వాదం, గురువుల ప్రోత్సాహంతోనే ఈ విజయాన్ని సాధించగలిగాను అని తెలిపారు.నేర్చుకున్న న్యాయ పరిజ్ఞానాన్ని సమాజ సేవకు వినియోగించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో సమర్థవంతమైన న్యాయవాదిగా పేదలు, బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా న్యాయ సహాయం అందించి వారికి అండగా నిలుస్తానని మహేష్ అన్నారు.ఈ జాతీయ స్థాయి పరీక్ష దేశవ్యాప్తంగా నిర్వహించగా 1,75,701 మంది అభ్యర్థులు హాజరైతే అందులో

1,15,805 మంది మాత్రమే అర్హత సాధించారు.

ఆంధ్రప్రదేశ్ నుండి వివరాలు:

హాజరైనవారు,2,595 మంది

ఉత్తీర్ణులైనవారు,962 మంది

అనర్హులు1,633 మంది

మునిపాటి మహేష్ సాధించిన ఈ విజయంపై శ్రీశైలం ప్రాంత ప్రజలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అధ్యాపకులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన న్యాయవృత్తిలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రాంతానికి మరింత కీర్తి తేవాలని అందరూ ఆకాంక్షించారు.



# తరాలు మారిన తగ్గని అభిమానం నాడు తండ్రి
# ఎమ్మెల్యే యరపతినేనిచేతుల్లో నేడు కుమారుడు నిఖిల్ వెన్నంటి







**మాచవరం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** తరాలు మారిన తగ్గని అభిమానం చూపించేయ్ గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఇప్పుడు యువ నాయకులు యరపతినేని నిఖిల్ యువత వెన్నంటే ఉండి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ముందుంటున్నారన్నారు ఇందుకు నిదర్శనమే మాచవరం మండలం రేగులగడ్డ గ్రామానికి చెందిన షేక్ మీరావాలి కుమారుడు షేక్ ఇమాంస చిన్న వయసులో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పరిటాల లో భాగంగా ఆనాడు నా చిన్నారిని ఎత్తుకొని ముద్దాడిన అపురూపక్షణం నేడు అది మధుర జ్ఞాపకం గా నిలిచిపోయింది ఆ పసివాడే నేడు యువకుడుగా ఎదిగి తన జీవితానికి బలమైన పునాది వేసుకునే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నాడు గురజాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు ఉద్యోగాలు కల్పించేందుకు మహా సంకల్పంతో యరపతినేని కుటుంబ సభ్యులు నిర్వహించిన పిడుగురాళ్ల మెగా జాబు మేళాలో అదే షేక్ ఇమామ్ స ఆశతో నమ్మకంతో ఈ ఇంటర్వ్యూలో హాజరు కావడం అందరి హృదయాన్ని హత్తుకుపోయేలా చేసింది ఈ సందర్భంగా యువనాయకులు ఎరపతినేని నిఖిల్ తో కలిసి ఫోటో దిగి రెండు తరాల మధ్య కొనసాగుతున్న ఆత్మీయ సంబంధానికి అచంచలమైన విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. నాడు తన బిడ్డ నాయకుడి చేతుల్లో పెట్టి ఆశీర్వాదం పొందిన మీరావాలి నేటి అదే బిడ్డ భవిష్యత్తు కోసం యువ నాయకుడు చేపట్టిన ఉపాధి యజ్ఞంలో భాగస్వామి కావడం నిజంగా అరుదైన అనుభూతి నాయకత్వం అంటే కేవలం పదవి కాదు తరాలపాటు ప్రజల మనసుల్లో నిలిచిపోయే నమ్మకం యరపతినేని కుటుంబంపై ఈ ప్రాంత ప్రజలు చూపిస్తున్న అభిమానం విశ్వాసం కాలం మారిన తరాలు మారిన ఎప్పటికీ చెరిగిపోదని ఇది చూస్తేనే అర్థమవుతుంది.

# ప్రభుత్వం జీవో నెం. 396ను వెంటనే రద్దు చేయాలి

దస్తావేజు లేఖర్లపై ఆంక్షలు ఎత్తివేయాలి --

తన్నీరు నాగేశ్వరరావు...

**జగ్గయ్యపేట, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం. 396ను వెంటనే రద్దు చేసి, దస్తావేజు లేఖర్లపై విధించిన ఆంక్షలు, నిషేధాలను ఎత్తివేయాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.సోమవారం జగ్గయ్యపేట పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట దస్తావేజు లేఖర్లు నిర్వహించిన శాంతియుత ధర్నాకు ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున మద్దతు ప్రకటించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్‌ను కలిసి దస్తావేజు లేఖర్లు పడే ఇబ్బందులను వివరించారు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ, గత నెల 30వ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం. 396 వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది దస్తావేజు లేఖర్ల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో అమలుతో దస్తావేజు లేఖర్ల వృత్తి దెబ్బతినడమే కాకుండా, ప్రజల ఆస్తుల భద్రత, న్యాయపరమైన రక్షణ కూడా దెబ్బతినే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నిర్ణయం వల్ల అనేక కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, దస్తావేజు లేఖర్లను ఇబ్బందులకు గురిచేసే చర్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖర్లతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.దస్తావేజు లేఖర్ల సమస్యలను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి, జీవో నెం. 396ను వెంటనే రద్దు చేసి వారి జీవనోపాధిని కాపాడాలని తన్నీరు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నిసా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గింజుపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యామల్, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి శీలం మంగారావు, మండల ప్రచార విభాగ అధ్యక్షులు వేశాల కనక చంద్రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పిడమర్తి ప్రభు, పట్టణ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఉసా సురేష్, దస్తావేజు లేఖర్ల సంఘం నాయకులు, సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ అవార్డులు అందించిన కలెక్టర్

మాచవరం మండలం నుండి ఆరుగురు విద్యార్థులు



**మాచవరం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులకు ప్రతిభ అవార్డులు తీసుకున్నారని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ సోమవారం తెలిపారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట భువనచంద్ర టౌన్ హాల్ నందు మాచవరం మండలానికి చెందిన పోలేశెట్టి సుబ్బరామయ్య. జడ్పీ హైస్కూల్ (మోర్జంపాడు) ఏటుకూరి వనజ (జీకే పబ్లిక్ స్కూల్) కొత్త చైతన్య లక్ష్మి షేక్ బషీర్ ఉన్నిసా (మాచవరం) వడ్డేటి లక్ష్మీ దుర్గ బాయ్ (కేజీబీవీ పిల్లుట్ల) పాకాల పాటి మృదుల (వేమవరం) విద్యార్థులకు పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల మాచర్ల వినుకొండ నరసరావుపేట ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మారెడ్డి చదలవాడ అరవిందబాబు జీవీ ఆంజనేయులు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు ల చేతుల మీదగా 20 వేల రూపాయలు నగదు చెక్కు ప్రశంసా పత్రం మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా పలనాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో కష్టపడి పరీక్షలు రాసి అత్యధిక మార్కులు సాధించటం పలనాడు జిల్లాకే గర్వకారణం అన్నారు అలాగే వచ్చే సంవత్సరం పల్నాడు జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలబెట్టాలన్నారు అలాగే ఈ విద్యార్థులు ప్రోత్సహించిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు అలాగే తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వారి పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు ఈ సందర్భంగా స్టయినింగ్ స్టార్స్ లను సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ముద్రగడ కుటుంబాన్ని పరామర్శించిన వంగవీటి రాధా,ఉండవల్లి అరుణ్‌కుమార్



**కిర్లంపూడి, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కిర్లంపూడిలో మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత స్వర్గీయ ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులను వంగవీటి మోహనరంగా కుమారుడు వంగవీటి రాధా,మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ముద్రగడ కుటుంబ సభ్యులు ముద్రగడ గిరిబాబు,బాలులను కలిసి సానుభూతి తెలిపారు.పద్మనాభంతో తమకు ఉన్న అనుబంధం,ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను వారితో పంచుకున్నారు.అనంతరం స్వర్గీయ ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన సేవలను ప్రజా జీవితాన్ని స్మరించుకున్నారు.కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ముద్రగడ కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ నాయకులు చిలుకూరి రామ్ కుమార్



**ప్రత్తిపాడు జూలై 20 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి, సీనియర్ నాయకులు ముద్రగడ పద్మనాభం అకస్మిక మరణం పట్ల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి చేరుకున్న చిలుకూరి రామ్ కుమార్, ముద్రగడ చిత్రపటాన్ని సందర్శించి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ముద్రగడ తో ఉన్న అనుబంధాన్ని, ప్రజా క్షేత్రంలో ఆయన అందించిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. అనంతరం, ముద్రగడ వారసులు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ముద్రగడ గిరిబాబు ని, ముద్రగడ బాలు ని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో ముద్రగడ కుటుంబానికి భగవంతుడు కొండంత ధైర్యాన్ని ప్రసాదించాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## షైనింగ్ స్టార్ అవార్డుతో ప్రతిభ చాటిన కొత్తమల్లంపేట విద్యార్థిని ఇందు

-జిల్లా స్థాయి అవార్డును మంత్రి కొల్లు రవీంద్ర, స్పీకర్ అయ్యన్న, కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా అందుకున్న విద్యార్థిని



**గొలుగొండ జూలై 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లిలో నిర్వహించిన షైనింగ్ స్టార్ అవార్డుల ప్రదానోత్సవంలో జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విభాగం నుంచి 34 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వారిలో కొత్తమల్లంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వేంపాటి ఇందు (562 మార్కులు) షైనింగ్ స్టార్ అవార్డును జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా అందుకున్నారు. కృషి, క్రమశిక్షణ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో ఈ ఘనత సాధించానని ఇందు తెలిపింది. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ముద్రగడ కుటుంబాన్ని పరామర్శించిన గుడివాడ అమర్నాథ్,ముదునూరి మురళీ కృష్ణంరాజు

బాలు,గిరిబాబులకు సానుభూతి తెలిపిన వైసీపీ నేతలు





**కిర్లంపూడి, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మృతి పట్ల వైఎస్సార్‌సీపీ నేతలు సంతాపం తెలిపారు.సోమవారం కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి చేరుకున్న వైసీపీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్,ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు,రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లి సూర్యప్రకాష్‌లు ముద్రగడ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ముద్రగడ తనయులు బాలు,గిరిబాబులను కలిసి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ముద్రగడ పద్మనాభం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## "రావణ కాష్టంలా మారిన ఆంధ్రప్రదేశ్"-వైసీపీ మహిళా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత

కూటమి పాలనలో మహిళలకు రక్షణ కరువు

ఇటీవల జరుగుతున్న ఘటనలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అనిత రాజీనామా చేయాలని డిమాండ్



**పిఠాపురం, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని,మహిళలు,చిన్నారులపై వరుసగా జరుగుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని కాకినాడ జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత విమర్శించారు.కూటమి ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ "రావణ కాష్టంలా మారిందని" ఆరోపించారు.ప్రతిరోజూ మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు,వేధింపులు జరుగుతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు.గుంటూరు నగరంలో మహిళను వివస్త్రను చేసి వేధించిన ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు.వాటర్ బోర్ మోటార్ పంపు విషయంలో రూ.10 వేలు ఇవ్వలేదన్న కారణంతో టీడీపీకి చెందిన వార్డు సెక్రటరీ మల్లేలమూర్తి,అతని కుటుంబ సభ్యులు మహిళపై దాడి చేశారని ఆరోపించారు.నడిరోడ్డుపై జరిగిన ఈ ఘటనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వరుస ఘటనలపై ఆగ్రహం కావలిలో గిరిజన మహిళలపై జరిగిన దాడి ఘటన మరువకముందే రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం తిమ్మాపురంలో మానసిక దివ్యాంగ బాలికపై అఘాయిత్యం,తొండంగి మండలం వడపంపాదిపేటలో ప్రేమ పేరుతో వేధింపులకు గురైన రజని ఆత్మహత్య ఘటనలు బాధాకరమన్నారు.కాకినాడ నగరం బుడంపేటలో బాలికపై జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు.మహిళలకు భద్రత కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.హోంమంత్రి అనిత బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మహిళలపై దాడులను అరికట్టలేని కూటమి ప్రభుత్వం "దుస్సాసన పార్టీలా వ్యవహరిస్తోంది" అంటూ వర్ధినీడి సుజాత ఘాటు వ్యాఖ్యలు చేశారు.

అఖండ భూమి

మంగళవారం 21-07-2026

# దైవజనులు నాయకుడైన యెహోషువ వలే లోపములేనివారిగా జీవించాలి - బ్రదర్ చాట్ల గంగయ్య





**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల జూలై 20 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ మంత్లీ మీటింగ్ ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చ్-దోర్నాల గ్రామంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు రెవరెండ్ కాసి మల్ల రూబెన్ గారి ఆధ్వర్యంలో దేవునికి మహిమకరంగా జరిగింది. సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ సువార్తికులు ముండ్ల చిన్న కోటయ్య గారు వాక్య పరిచర్య చేస్తూ దైవజనుడు ముందుగా తనకు తాను సిద్ధపడి దైవ సందేశాన్ని ఇతరులకు బోధిస్తూ సన్మార్గంలో ప్రజలను నడిపించాలని , సువార్తికుడు సమయమనక అసమయమనక సువార్త పరిచర్య చేయాలని తెలియచేయడం జరిగింది. దోర్నాల టౌన్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ మరియు మార్కాపురం జిల్లా క్రీస్తు సంఘ సువార్తికుల చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు సువార్తికులు చాట్ల గంగయ్య గారు మాట్లాడుతూ దైవ సేవకులు అందరూ యెహోషువ వలె నాయకత్వపు లక్షణములను కలిగి ఉండాలని, లోపము లేని వారిగా జీవిస్తూ బలహీనంగా ఉన్నటువంటి సువార్తికులను బలపరుస్తూ వారికి చేయూతనిచ్చేవారిగా నాయకుడు ఉండాలని అదేవిధంగా యేసుక్రీస్తు యొక్క అడుగుజాడల్లో నాయకుడు నడుస్తూ ,అనేక మందిని నడిపించు వ్యక్తిగా , శక్తిగా ఉండాలని సేవకులను ఉద్దేశించి ప్రబోధించడం జరిగింది. దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ మంత్లీ మీటింగ్ విచ్చేసిన సేవకులందరూ భారతదేశంలోని ప్రజలందరి క్షేమము మరియు ప్రభుత్వములను నడిపిస్తున్న నాయకుల క్షేమము కొరకు ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మిషనరీ బుట్టి పాల్ స్పర్జన్,గౌరవ అధ్యక్షులు రెవరెండ్ సింగా యేసుదానం, వైస్ ప్రెసిడెంట్ ప్రీచర్ చాట్ల ఇర్మియా, జనరల్ సెక్రెటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్ ,జాయింట్ సెక్రెటరీ రెవరెండ్ డాక్టర్ బరిగేల జాన్ ప్రసాద్ రావు, ట్రెజరర్ రెవరెండ్ యలకపాటి రంజిత్ రాజ్, రెవరెండ్ సింగా ఏసన్న, రెవరెండ్ పూర్ణ కంటి జేమ్స్ ,పాస్టర్ సన్నెపోగు ప్రభుదాసు, పులుకూరి కోటేష్, రెవరెండ్ జడ్డా నాగయ్య, రెవరెండ్ గుంటి బాబురావు మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

## పేట డిప్యూటీ ఎమ్మార్వో సిహెచ్ వెంకటేశ్వర్లు వినతి పత్రం సమర్పించిన సామాజికవేత్త మాదాసు భాను ప్రసాద్.

**చిలకలూరిపేట జూలై 20 (అఖండ భూమి న్యూస్):** నీట్ ప్రశ్నాపత్రం లీక్ తదనంతరం పరీక్షల రద్దు కారణంగాదేశవ్యాప్తంగా20మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, విద్యా వ్యవస్థలో మార్పుకై దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రామన్ మెగసెసే అవార్డు (ఆసియా నోబెల్ బహుమతి) గ్రహీత , లడఖ్‌కు చెందిన ప్రముఖ ఇంజనీర్, విద్యావేత్త మరియు పర్యావరణవేత్త అయిన సోనమ్ వాంగ్చుక్ కొందరు విద్యార్థులతో కలిసి కోట్లాదిమంది విద్యార్థుల భవిష్యత్తును కాంక్షించి గత 21 రోజులుగా ప్రాణాలను ఫణంగా పెట్టి ఆమరణ నిరాహారదీక్ష చేస్తుంటే, ది.18.07.26 న ఢిల్లీ పోలీస్ లుబలవంతంగా దీక్షను భగ్నం చేశారని లేఖలో పేర్కొన్నారు.దేశంలోనే అత్యధికంగా 22 లక్షల మంది ఆశావహులైన విద్యార్థులు, వైద్య వృత్తిలో రాణించాలనిసంవత్సరాల తరబడి లక్షలు వెచ్చించి,కష్టపడి చదివి వ్రాసే పోటీ పరీక్షలలో ఈ రకంగా లీక్ లు జరగడం చాలా దురదృష్టకరమని, పరీక్షల నిర్వహణా వైఫల్యం కారణంగా చనిపోయిన విద్యార్థుల ఆత్మహత్యల పై ప్రభుత్వం స్పందించలేకపోవడం విచారకరమని, కనీసం ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలనుపరామర్శించడం కానీ, ఇందు నిమిత్తమై కాంపెన్సేషన్ ప్రకటించడం కానీ చేయలేదని లేఖలో పేర్కొన్నారు.1956లో జరిగిన రైలు ప్రమాదానికి నాటి రైల్వే శాఖ మంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి నైతిక బాధ్యత వహిస్తూ ఆనాడు రాజీనామా చేసి రాజ్యాంగపదవులు నిర్వహించే వారికి ఆదర్శంగా నిలిచారని,కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించకుండా తన పదవిని పట్టుకొని వేలాడుతున్నారని, ఎందరో విద్యార్థులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వీధుల్లో కళాశాలకు దూరంగా ఉద్యమాలు చేస్తూ ఉంటే దేశ ప్రధాని మౌనం వహించడం సరియైనది కాదని లేఖలో పేర్కొన్నారు.ఇప్పటికైనా పరీక్షల నిర్వహణా వైఫల్యం కారణంగా చనిపోయిన విద్యార్థులకు తగిన కాంపెన్సేషన్ ప్రకటించి, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను పదవి నుంచి తప్పించి ఆ స్థానంలోసమర్థుడైన వ్యక్తిని నియమించి భవిష్యత్తులో పరీక్షలనిర్వహణలోఅవకతవకలు జరగకుండా, ప్రశ్నాపత్రాలు లీక్ కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులుసుబ్బారావు,విశ్రాంత ఉపాధ్యాయులు విన్సెంట్ పాల్, హరి ప్రసాద్, మరిపూడి ప్రసాద్, కృష్ణ ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్, కంద భాస్కర్, మునుకొండ వెంకటరావు, మోహన్ రావు,అల్లా బక్షు, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రూ.1.40 కోట్లతో నిర్మిస్తున్న మడికి--చిలకలపాడు సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీడీవో ఏ. రాజు



**ఆలమూరు,జూలై 20(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని మడికి గ్రామం నుంచి శివారు చిలకలపాడు వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణానికి నాబార్డ్ నిధుల నుంచి రూ.1.25 కోట్లు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధుల నుంచి రూ.15 లక్షలు, మొత్తం రూ.1.40 కోట్ల వ్యయంతో చేపట్టారు.ఈ సందర్భంగా ఆలమూరు ఎంపీడీవో ఏ. రాజు,కూటమి పార్టీల గ్రామ నాయకులతో కలిసి నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ రహదారి నిర్మాణం పూర్తయితే మడికి గ్రామ ప్రజలతో పాటు చిలకలపాడు శివారు ప్రాంత ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సైతం సౌకర్యవంతంగా మారుతుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదో రోజుకు చేరిన అక్క చెల్లెల్లు నిరసన దీక్ష

## సంపూర్ణ మద్దతు ప్రకటించిన జేఏసీ నాయకులు



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 20 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఎదుట కాకురు లోవదేవి, కాకురు సుధారాణి ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమం ఐదవ రోజుకు చేరుకుంది. తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది, వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వారు చేస్తున్న ఈ పోరాటానికి సోమవారం స్థానిక జేఏసీ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.నిరసన శిబిరాన్ని సందర్శించిన కొయ్యూరు జేఏసీ నాయకులు బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారి పోరాటం న్యాయబద్ధమైనదని, అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సత్వరమే సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. సమస్య పరిష్కారమయ్యే వరకు వెనకడుగు వేసేది లేదని నిరసనకారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షుడు సురబోయిన అశోక్ లాల్, ఉపాధ్యక్షుడు కొర్రా తిరుపతి, సభ్యులు పాటి చంద్రశేఖర్, తదుపరి నాయకులు పాపారావు మాస్టారు, శ్యామల వరలక్ష్మి,శంకురమ్మ,సీపీఎం నాయకులు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన చైర్ పర్సన్



**బెల్లంపల్లి జులై 20(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డ్ లో సోమవారం యూఐడీఎఫ్ నిధులు రూ.15 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు వారితో స్థానిక వార్డు కౌన్సిలర్ పీక ఎల్ల బాయ్,జంగం కల్పన-గౌస్, కాంగ్రెస్ నాయకులు కంకటి శ్రీనివాస్, పీక లక్ష్మణ్,నీలీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# బోనకల్ మండలానికి నూతన విద్యుత్ శాఖ ఏఈ



**బోనకల్ జూలై 20 (అఖండ భూమి న్యూస్):** బోనకల్ మండల పరిధిలోని 12 గ్రామాలకు గాను విద్యుత్ శాఖ నూతన సెక్షను ఏర్పరిచిన కలకోట సెక్షన్ కు నూతన విద్యుత్ శాఖ ఏఈ జీ. మోహన్ బోనకల్ సబ్ డివిజన్ కార్యాలయం నందు బాధ్యతలు చేపట్టారు మండలంలోని విద్యుత్ వినియోగదారులకు సమస్యలు తొందరగా పరిష్కరించడం కొరకు నూతన సెక్షన్ ఏర్పాటు చేశారు. విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉంటారు అని తెలియజేశారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలి అని ఎంపీడీవోకు వినతిపత్రం




**బోనకల్ జూలై 20 (అఖండ భూమి న్యూస్):** బోనకల్‌లోని ఖమ్మం బస్ స్టాండ్ అవరణలో భారతదేశ మాజీ ప్రధాని, జాతి నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మా పార్టీ నిర్ణయించింది. ఇందిరా గాంధీ దేశానికి చేసిన అమూల్య సేవలు, సమాజ అభివృద్ధి, మహిళా సాధికారత మరియు దేశ ఐక్యతకు చేసిన కృషి గ్రామ ప్రజలందరికీ స్ఫూర్తి. ఆమె విగ్రహం ఏర్పాటు ద్వారా యువతకు, విద్యార్థులకు, ప్రజలకు స్ఫూర్తి అందుతుంది. ఈ విగ్రహం ఏర్పాటు కోసం మా పార్టీవి బాధ్యతతో అన్ని ఖర్చులు భరించి, సరైన ప్రమాణాలతో, పంచాయతీ నిబంధనలకు అనుగుణంగా నిర్మించడానికి సిద్ధంగా ఉంది. దీనికి అవసరమైన అనుమతులు మరియు మీ మంచి సహకారం అందించవలసిందిగా మీకు వినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ అభ్యర్థనను పరిశీలించి, త్వరితగతిన అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను.పసగిలపాటి కోటేశ్వరరావు , సీనియర్ నాయకులు అంతోటి వెంకటేశ్వర్లు రావట్ల రామాచారి జిల్లా చకరేత్రి భూక్యా బాలక్రిష్ణ , గూగులోత్ వేణు చకరేత్రి, ఉప అధ్యక్షులు జ్వాల, గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి విల్లా అందరి సమక్షంలో ధరకాస్తు అందజేయడం జరిగింది.

# బోనకల్‌లో విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణకు శ్రీకారం



**బోనకల్, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** బోనకల్ గ్రామంలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో సోలార్ మీటర్ల కొరకు 9 మీటర్ల విద్యుత్ స్తంభాల ఏర్పాటు, నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మాణ పనులకు విద్యుత్ శాఖ అధికారులు, బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గం సంయుక్తంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ.. గ్రామంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను చేపట్టడం జరిగిందన్నారు.నూతన స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు పూర్తయిన అనంతరం తక్కువ వోల్టేజ్ సమస్యలు తగ్గడంతో పాటు, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ, పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. గ్రామాభివృద్ధిలో భాగంగా విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు కొండ, విద్యుత్ శాఖ అధికారులు ప్రవీణ్ కుమార్, రాజేష్, గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మరిదు శేషు, అంతోటి శ్రీను, పోటు వెంకటేశ్వర్లు, షేక్ మీరా సాహెబ్, ఉప్పర శ్రీను మరియు తేలూరి రమేష్ , అంతోటి వెంకటేశ్వర్లు, చిన్న నరసింహ, తోటపల్లి స్వామి, రామాచారి గ్రామ పెద్దలు, నాయకులు, సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జీవో 396కు వ్యతిరేకంగా ప్రత్తిపాడు దస్తావేజు లేఖర్ల నిరసన

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిలిచిన రిజిస్ట్రేషన్ సేవలు

## ప్రభుత్వ నిర్ణయంతో దస్తావేజు లేఖర్ల మనుగడ ప్రశ్నార్థకం



**ప్రత్తిపాడు, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్లు సోమవారం పెన్‌డౌన్ కార్యక్రమం నిర్వహించారు.దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ లావాదేవీలు పూర్తిగా నిలిచిపోయాయి.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖలో సంస్కరణల పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబర్ 396ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దస్తావేజు లేఖర్లు నిరవధిక సమ్మెకు దిగారు.ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా దస్తావేజు లేఖర్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ జీఓ 396 అమలుతో తమ ఉపాధిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రైవేట్ రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ద్వారా జరిగే ప్రతి దస్తావేజు లావాదేవీపై రూ.2 వేలు అదనపు రుసుము వసూలు చేసే విధానం సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం మోపుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని,ఈ నెల 31 వరకు పెన్‌డౌన్ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షుడు పంచదార్ల నాగేశ్వరరావు,ఉపాధ్యక్షుడు అత్తి ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్ఎస్ఎస్,కిసాన్ సంఘ్ ప్రముఖులు




**కిర్లంపూడి, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** దివంగత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులను సోమవారం సాయంత్రం ఆర్ఎస్ఎస్,కిసాన్ సంఘ్ ప్రముఖులు పరామర్శించారు.ముందుగా ముద్రగడ పద్మనాభం సమాధి వద్ద నివాళు లర్పించిన వారు అనంతరంఆయన కుమారులు గిరిబాబు,బాలులను కలిసి ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభానికి సంఘ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ముద్రగడ గణవేష్ ధరించి సంఘ్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని ముక్కు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర నాయకులు ఓలేటి సత్యనారాయణ,రవి,రామరాజు,కిసాన్ సంఘ్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా,కోశాధికారి కంపరపు నాగేశ్వరరావు,దొడ్డిపట్ల సోమన్నదొర,కంటా కాశీవిశ్వనాథం,విజ్ఞాన భారతి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జి శ్రీనివాసరావు,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ కుటుంబానికి యూటీఎఫ్ అండ

## పాయల రాము కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం




**ప్రత్తిపాడు, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు మెయిన్ పాఠశాలలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పాయల రాము ఇటీవల మృతి చెందారు.ఆయన మృతికి సంతాపంగా ప్రత్తిపాడు మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు.గోదావరి యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ పథకంలో సభ్యుడిగా ఉన్న పాయల రాము కుటుంబానికి మండల శాఖ తరపున రూ.3 లక్షల చెక్కును అందజేశారు.మండల అధ్యక్షుడు కోడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎంవీ సాయిరాం,మండల విద్యాశాఖ అధికారి వి రాజబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు వీవీ రమణ, తోట సీతారామయ్య,జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఆర్ రామలింగేశ్వరరావు,మండల ప్రధాన కార్యదర్శి ఎంవీ రమణ,మండల నాయకులు జీఎస్ ప్రసాద్ బాబు,సీహెచ్ గణేష్,పల్లా సత్తిబాబు,ఎం స్వామికుమార్,ఎస్ నాగేశ్వరరావు,సీహెచ్‌వీ సూర్యా వతి, ఏ తాతబ్బాయి,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలంపల్లిలో ఆలస్యం భరతమ్మ గారి దశదిన కార్యక్రమం

## పాల్గొని నివాళులర్పించిన వత్సవాయి మండల టీడీపీ నాయకులు..



**వత్సవాయి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామ నివాసి ఆలస్యం లింగయ్య గారి మాతృమూర్తి ఆలస్యం భరతమ్మ గారి దశదిన కార్యక్రమం సోమవారం నాడు గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.?ఈ కార్యక్రమానికి వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. వత్సవాయి మండల టీడీపీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు గారు, ఉపాధ్యక్షులు దారేల్లి చిరంజీవి గారు, మరియు సీనియర్ నాయకులు వంకాయలపాటి బ్రహ్మం గారు ఈ కార్యక్రమంలో పాల్గొని, స్వర్గీయ భరతమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం వారు భరతమ్మ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుమారుడు లింగయ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి పుట్టింటి సారె సమర్పణ



**పెనుగంచిప్రోలు జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఆషాడమాసం సందర్భంగా గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి మరియు పరివార దేవత మూర్తులకు సోమవారం అమ్మవారి పుట్టిన ఊరు అనిగండ్లపాడు గ్రామం నుంచి మహిళలు సారె సమర్పించి బోనాలు చెల్లించారు.వీరికి ఆలయం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికి సారెను అమ్మవారికి అందజేశారు.అనంతరం సారె తీసుకు వచ్చిన వారికి వేద పండితుల అశీర్వచనం అనంతరం ఆలయం వారు అన్న ప్రసాదం అందజేశారు.ఈకార్యక్రమంలో ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసరావు, సూపరెంటెంట్ రాజు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ మరియు గ్రామపెద్దలు,తదితరులు పాల్గొన్నారు.


# చమ్మ చింత ఎస్సీ బాలుర హాస్టల్లో దుప్పట్లో నైట్ డ్రెస్సులు పంపిణీ చేసిన

## స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియా



**నాతవరం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల చమ్మచింత ఎస్సి బాలుర వసతి గృహంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియా చేతులమీదుగా విద్యార్థులకు దుప్పట్లు నైట్ డ్రెస్సులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు ఎస్సీ వసతి గృహంలో పిల్లలకు నాణ్యమైన విద్య ప్రతినెల పిల్లలకు వైద్య పరీక్షలు చేయించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని ఆయన తెలిపారు వసతి గృహం ప్రాంగణంలో పెంచుతున్న కూరగాయలను పూల మొక్కలను పరిశీలించి ఎంతో ఆనందదాయకం ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ రాజేశ్వరరావు మాజీ ఎంపీటీసీ టిడిపి నాయకులు కాసేపు నూకరాజు హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించిన అధికారులు



**చింతకాని, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** చింతకాని మండల పరిధిలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే, దరఖాస్తుల పరిశీలన, అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో నమోదు చేయడం, అభ్యంతరాలు మరియు మార్పులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం వంటి అంశాలపై అధికారులు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బీఎల్ఓలు, బీఎల్ఏలు, బీఎల్ఓ సూపర్వైజర్, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య విద్యకు అర్హత సాధించిన సమీర్

ప్రశంసా పత్రం అందించిన మంత్రి ఫరూక్ జిల్లా కలెక్టర్ రాజకుమారి






**వెల్దుర్తి (జూలై 20) అఖండ భూమి న్యూస్:** ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 282 మార్కులు సాధించి వైద్య విద్యకు అర్హత సాధించిన షేక్ సమీర్ కు రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి లు ప్రశంసా పత్రం అందజేశారు. వెల్దుర్తి పట్టణానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యులు అమీర్ ఫాతిమా దంపతుల కుమారుడు సమీర్ డోన్ పట్టణంలోని శ్రీ సుధా జూనియర్ కళాశాలలో బైపిసి చదువుతూ 1000/922 మార్కులు సాధించాడు. డాక్టర్ కావాలనే లక్ష్యంతో తన శారీరక వైకల్యాన్ని లెక్క చేయక పి హెచ్ సి కోటా కింద నీట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సమీర్ షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యాడు. రాష్ట్రంలో చదువుతున్న విద్యార్థులను ఉత్తేజ పరచడానికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ షైనింగ్ స్టార్ అవార్డు తో సత్కరించి 20వేల రూపాయల నగదు బహుమతులు ప్రకటించారు. ఇందులో భాగంగా నంద్యాలలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ శాఖమంత్రి ఫారుక్ ,జిల్లా కలెక్టర్ రాజకుమారి పలువురు అధికారుల సమక్షంలో సమీర్ అవార్డును అందుకున్నారు. తమ కళాశాల విద్యార్థి షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల డోన్ శ్రీ సుధా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యోగానంద రెడ్డి తోపాటు కళాశాల ఉపాధ్యాయులు సమీర్ కు అభినందనలు తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో సమీర్ వైద్యుడిగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.

# ఉపాధి రక్షణకై ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావును ఆశ్రయించిన దస్తావేజు లేఖరులు



**చిలకలూరిపేట జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానం అమలులోకి వస్తే తమ ఉపాధి తీవ్రంగా దెబ్బతింటుందని దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన 'పెన్ డౌన్' నిరసనలో భాగంగా వారు చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావును కలిసి తమ సమస్యలను వివరించారు. పీపీపీ విధానం అమలైతే ఎన్నో ఏళ్లుగా దస్తావేజు రచన వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలు ఉపాధిని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించి, సంప్రదాయ వృత్తులను కాపాడేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు వారి వినతిని స్వీకరించి సమస్యను పూర్తిగా పరిశీలిస్తానని తెలిపారు. దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్ల ఆందోళనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే హామీపై దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్లు ఆశాభావం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తమ జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# షుగర్ లెవెల్స్ కంట్రోల్లో ఉండాలంటే పచ్చడి తినాల్సిందే..!

పచ్చళ్లలో మంచి సూక్ష్మజీవులు ఉంటాయి.. వాటిని ప్రోబయోటిక్స్ అంటారు. ఇవి మన కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. మంచి బ్యాక్టీరియా పెరగడం వల్ల మనం తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. దీని వల్ల నీరసం తగ్గి.. మనకు ఎక్కువ శక్తి వస్తుంది. అయితే కడుపులో మంట లేదా పుండు ఉన్నవారు మాత్రం పచ్చళ్లను ఎక్కువగా తినకూడదు. అలా తింటే వారి సమస్యలు పెరిగే అవకాశం ఉంది. పచ్చళ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఇవి బాగా సహాయపడతాయి. బరువు పెరిగే సమస్యతో బాధపడేవారు పచ్చళ్లు తింటే బరువు అదుపులో ఉంటుంది. కానీ ఎప్పుడూ కొద్దిగానే తినాలి. ఎక్కువ తింటే మాత్రం సమస్యలు రావచ్చు. కాబట్టి పచ్చళ్లను తగినంత పరిమాణంలో తీసుకోవడం మంచిది. కండరాల నొప్పులు తగ్గించడంలో కూడా పచ్చళ్లు సహాయపడతాయి. వ్యాయామం చేసిన తర్వాత వచ్చే కండరాల నొప్పిని తగ్గించడానికి ఇవి బాగా పనిచేస్తాయి. ఇది ఆటలు ఆడేవారికి లేదా వ్యాయామం చేసేవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కండరాల నొప్పి తగ్గితే శరీరం బాగా పనిచేస్తుంది.. అలాగే శక్తి కూడా ఎక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడంలో పచ్చళ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పచ్చళ్లలో ఉండే పోషకాలు రక్తాన్ని ఎక్కువగా పెరగకుండా చూస్తాయి. దీని వల్ల డయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. రక్తంలో చక్కెర సరైన స్థాయిలో ఉంటే మన ఆరోగ్యం బాగుంటుంది.. మనం తేలికగా ఉంటాము. పచ్చళ్లలో చాలా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన శరీరంలో హాని చేసే కణాలను (ఫ్రీ రాడికల్స్) ఎదుర్కొంటాయి. ఈ ఫ్రీ రాడికల్స్ వల్ల చాలా రకాల రోగాలు వస్తాయి. పచ్చళ్లను తరచుగా తినడం వల్ల క్యాన్సర్ లాంటి పెద్ద రోగాలు రాకుండా సహాయపడుతుంది. మన శరీరం ఆరోగ్యంగా ఉండటానికి పచ్చళ్లు చాలా అవసరం. పచ్చళ్లు తినడం వల్ల మన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. అంటే మన శరీరాన్ని రోగాల నుంచి కాపాడే శక్తి బలపడుతుంది. పచ్చళు తీసుకోవడం వల్ల వైరస్, బ్యాక్టీరియా వంటి ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. వాతావరణం మారినప్పుడు వచ్చే జబ్బులు కూడా రాకుండా ఉంటాయి. కాబట్టి పచ్చళ్లు తినడం మన ఆరోగ్యానికి మంచిది. మన గుండెను బలంగా ఉంచడంలో కూడా పచ్చళ్లు సహాయపడతాయి. పచ్చళ్లలో ఉండే ప్రోబయోటిక్స్ గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. గుండె ఆరోగ్యం బాగుంటే మనం సంతోషంగా ఉండగలుగుతాము. పచ్చళ్లలోని పోషకాల వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి.. మన శరీరం బలంగా మారుతుంది. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో పచ్చళ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ ఎక్కువైతే చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. పచ్చళ్లలో ఉండే పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. శరీరంలో కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. కొవ్వు తగ్గడం వల్ల బరువు తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ విధంగా పచ్చళ్లను మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల మన శరీరానికి ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి.

# రాయన్నపేటలో ఘనంగా నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెల భూమి పూజ

**బోనకల్ జూలై 20 (అఖండ భూమి న్యూస్):** సుమన్ గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం మరియు స్థానిక యంత్రాంగం వేగంగా అడుగులు వేస్తోంది.ఇందులో భాగంగా బోనకల్ మండల పరిధిలోని రాయన్నపేట గ్రామపంచాయతీలో విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి శ్రీకారం చుట్టారు. గ్రామ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ల పునరుద్ధరణ పనులను అధికారికంగా ప్రారంభించారు.ఈ పునరుద్ధరణ పనుల్లో భాగంగా నూతనంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెల నిర్మాణానికి సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా భూమి పూజ నిర్వహించారు.ముఖ్య అతిథులుగా సర్పంచ్, సీనియర్ నాయకులు రాయన్నపేట గ్రామ సర్పంచ్ మరియు బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చావా నాగేశ్వరరావు కూడా పాల్గొని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనే విషయాన్ని స్పష్టం చేశారు. "గ్రామంలో లో-వోల్టేజ్ సమస్యలను అధిగమించేందుకు మరియు రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఎంతగానో దోహదపడతాయి. ప్రజల అవసరాలను గుర్తించి పనులను వేగవంతం చేస్తున్నాం."కర్నాటి రామకోటేశ్వరరావు, రాయన్నపేట సర్పంచ్ పాల్గొన్న విద్యుత్ శాఖ అధికారులు ఈ భూమి పూజ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, లైన్ మెన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు సాంకేతికంగా ఎలా ఉపయోగపడుతుందో వారు వివరించారు.ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు హామీ ఇచ్చారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్‌కు మరియు నాయకులకు గ్రామ ప్రజలు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఝాన్సీరాణి వారసత్వం అంటే ఇదేగా.. గర్భంతో ఉండి రెండేళ్ల కొడుకుతో కార్గిల్ యుద్ధంలో







ఇప్పుడు ఎక్కడ చూసినా ఆపరేషన్ సిందూర్ వార్తలే.. ఏ నోట విన్నా సోఫియా ఖురేషి, వ్యోమికా సింగ్‌ల గురించే .. అయితే అవసరం అయితే ఆడది యుద్ధం బెబ్బులిలా పోరాడుతుందని కార్గిల్ యుద్ధంలో కూడా ఓ మహిళా ఆర్మీ ఆఫీసర్ నిరూపించారు. ఇప్పుడు 1999 లో జరిగిన కార్గిల్ యుద్ధంలో ధైర్య సాహసాలతో పోరాడిన మహిళా ఆర్మీ ఆఫీసర్ గురించిన ఒక కథ వైరల్ అవుతోంది. ఆ సమయంలో ఆ ఫీసర్ గర్భవతి.. రెండేళ్ల బిడ్డకు తల్లి. అయినా దేని గురించి చింతించకుండా.. దేశ రక్షణ కోసం సైన్యంతో ధైర్యంగా పోరాడింది. ఆమె స్ఫూర్తిదాయకమైన కథ ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. ఆ మహిళా ఆఫీసర్ గురించి తెలుసుకుందాం.. ఆపరేషన్ సిందూర్ తర్వాత.. దేశంలో మాత్రమే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా భారత సైన్యం బలం, పరాక్రమం గురించి చర్చ జరుగుతూనే ఉంది. అయితే, ఈ ఆపరేషన్ తర్వాత కల్నల్ సోఫియా ఖురేషి , వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇది భారతీయులు మహిళలు ఇచ్చే ప్రాధాన్యతను చెప్పకనే చెప్పింది అంటూ ప్రపంచం దృష్టిని ఆకర్షించడమే కాదు ప్రతి ఒక్కరూ వారిని ప్రేరణగా తీసుకొని, మహిళలు ఇలాగే ఉండాలని చెబుతున్నారు కూడా. ఇదిలా ఉండగా 999లో కార్గిల్ యుద్ధంలో పోరాడిన ఒక ధైర్యవంతురాలైన మహిళా సైనికాధికారి కథ వైరల్ మళ్ళీ తెరపైకి వచ్చింది. మహిళా ఆర్మీ ఆఫీసర్ యాషికా హత్వాల్ త్యాగి. యుద్ధ సమయంలో యాషికా గర్భవతి.. రెండేళ్ల బిడ్డకు తల్లి. అయినప్పటికీ కార్గిల్ యుద్ధంలో శత్రు సైన్యంతో ధైర్యంగా పోరాడారు. తను ఒక తల్లిని, గర్భవతిని అనేది పట్టించుకోలేదు . దేశ రక్షణ తన ప్రాధాన్యత అనుకున్నారు.

### గర్భవతిగా కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న ఆఫీసర్

**సూర్యునిపై శని వక్రదృష్టి ఈ5రాశుల వారికి 30రోజులు కష్టాలే కష్టాలు**

1999 లో జరిగిన కార్గిల్ యుద్ధం గురించి .. ఈ యుద్ధంలో ధైర్యంగా పోరాడి దేశానికి విజయం తెచ్చిన సైనికుల గురించి తలచుకుని నేటికీ గర్వ పడతారు. అయితే ఈ యుద్ధంలో పోరాడిన ఆర్మీ ఆఫీసర్స్ లో యాషికా హత్వాల్ త్యాగి అనే మహిళా సైనికాధికారి ఒకరు. ఇటీవల రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో.. యాషికా హత్వాల్ త్యాగి గర్భవతిగా ఉన్నప్పుడు కార్గిల్ యుద్ధంలో చేసిన కార్గిల్ యుద్ధం గురించి మాట్లాడారు. పాడ్‌కాస్ట్‌లో, యాషికా త్యాగి కార్గిల్ లో యుద్ధం చేయడనికి వెళ్తున్న సమయంలో తాను రెండు నెలల గర్భవతిని అని.. అప్పటికే రెండేళ్ళ చిన్నారి కూడా ఉన్నట్లు వెల్లడించారు. ఈ వీడియో బి7773 అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేయబడింది.

**వీడియోను ఇక్కడ చూడండి:**

కార్గిల్ యుద్ధ సమయంలో యాశికా లేహ్ నుంచి సియాచిన్ హిమానీనదం వరకు లాజిస్టిక్స్ కార్యకలాపాలను నిర్వహించారు. 1999 మే నెలలో యుద్ధం ప్రారంభమవుతుందని తమకు అసలు తెలియదు. అయితే ఆ సమయంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి కారణంగా.. రెండేళ్ళ తన కొడుకును తన తోనే ఉంచుకోవలసి వచ్చింది. పిల్లవాడిని కమాండ్‌లో ఉంచడానికి అనుమతి కోసం కమాండింగ్ అధికారిని అడిగాను.. అధికారి అంగీకరించారు. అలా ఓవైపు చిన్నారి బాలుడి పెట్టుకుని మరీ యుద్ధంలో శత్రువులపై పోరాడినట్లు చెప్పిన యశికా గురించి తెల్సిన తర్వాత చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుతం ఆర్మీ నుంచి రిటైర్ అయిన యాషికా త్యాగి మోటివేషనల్ స్పీకర్ , నాయకత్వ శిక్షకురాలిగా పనిచేస్తున్నారు.

# చంద్ర బింబంలా మెరిసే ఫేస్ మీ సొంతం కావాలా.. చాక్లెట్ ఈ ఫేస్ ప్యాక్ లు ట్రై చేయండి బెస్ట్ రిజల్ట్ మీ సొంతం..



వేసవిలో, ఎండ, దుమ్ము, కాలుష్యం కారణంగా చర్మంపై టాన్ పెరిగిపోతుంది. ముఖం మీద మొటిమలు, నల్లటి మచ్చలు రావడం మొదలవుతుంది. ఇది చర్మం కాంతిని తగ్గిస్తుంది. కనుక ఈ సమస్యలన్నింటినీ వదిలించుకోవడానికి ఇంట్లోనే చాక్లెట్‌తో ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు. కనుక ఈ రోజు ఫేస్ మాస్క్ ను ఎలా తయారు చేయాలి? దాని ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. చంద్ర బింబంలా మెరిసే ఫేస్ మీ సొంతం కావాలా.. చాక్లెట్ ఈ ఫేస్ ప్యాక్ లు ట్రై చేయండి.. బెస్ట్ రిజల్ట్ మీ సొంతం.. మీరు ఎవరికైనా చాక్లెట్ బహుమతిగా ఇచ్చి ఉంటారు లేదా కొన్నిసార్లు మూడ్ ని మార్చుకోవడానికి చాక్లెట్ ని తింటూ ఉంటారు. పిల్లలు అయినా, పెద్దలు అయినా, అందరికీ చాక్లెట్ అంటే ఇష్టం. అందుకే చాక్లెట్ ని తినే అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉంటారు. అయితే చాక్లెట్ చర్మ సమస్యలను నయం చేయడంలో కూడా సహాయపడుతుందని మీకు తెలుసా? చాక్లెట్ తో తయారు చేసిన ఫేస్ ప్యాక్ ని ముఖం మీద అప్లై చేయడం ద్వారా గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చు. ఈ ఫేస్ మాస్క్‌లు ముఖంపై పేరుకున్న మురికిని తొలగించి చర్మాన్ని శుభ్రంగా చేస్తుంది. కనుక ఇక నుంచి చాక్లెట్ తినడంతో పాటు, చాక్లెట్ ఫేస్ మాస్క్ ని అప్లై చేసుకునే ప్రయత్నం చేయండి. అయితే చాక్లెట్ చర్మానికి ఎలా మేలు చేస్తుంది. దీనిని ముఖానికి అప్లై చేయడం సురక్షితమేనా వంటి అనేక ప్రశ్నలు మనస్సులో మెదులుతూ ఉంటాయి. కనుక ఈ రోజు చర్మ సంరక్షణలో చాక్లెట్‌ను ఎలా భాగంగా చేసుకోవచ్చో తెలుసుకుందాం. తద్వారా మీ చర్మం మెరుపు చెక్కుచెదరకుండా ఉంటుంది.

### చాక్లెట్ చర్మానికి ఎందుకు మేలు చేస్తుంది?

డార్క్ చాక్లెట్‌లో కాటెచిన్‌లు, పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాల్స్ ఉంటాయి. డార్క్ చాక్లెట్‌లో ఉండే ఫ్లేవనాయిడ్లు కొల్లాజెన్ ఉత్పత్తికి కూడా సహాయపడతాయి. ఇది మీకు ప్రకాశవంతమైన, మచ్చలేని చర్మాన్ని ఇస్తుంది.

### ఆ దేశంలో నరకానికి ద్వారం.. అక్కడికి వెళ్తే ప్రాణంతో తిరిగి రారట

**చాక్లెట్ డార్క్ చాక్లెట్ ఫేస్ మాస్క్ తో ఈ 5 ఫేస్ మాస్క్ లను తయారు చేసుకోండి.**

చాక్లెట్ ,షుగర్ పేస్ మాస్క్ తయారు చేయడానికి 2 డార్క్ చాక్లెట్లు, 4-5 చెంచాల పాలు, 3 చెంచాల బ్రౌన్ షుగర్ మరియు 1 చెంచా ఉప్పు అవసరం. ముందుగా చాక్లెట్ కరిగించి దానిలో ఉప్పు , చక్కెర కలపండి. చల్లారిన తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాలు ఉంచి.. ఆపై చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. ఈ మాస్క్ మీ చర్మాన్ని మృదువుగా , కాంతి వంతంగా మార్చడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్ , అరటిపండు ఫేస్ మాస్క్

చాక్లెట్ .. అరటిపండు ఫేస్ మాస్క్ తయారు చేయడానికి 2 టీస్పూన్ల కోకో పౌడర్, 1 టీస్పూన్ తేనె, అర కప్పు గుజ్జు చేసిన అరటిపండు, 1 టీస్పూన్ పెరుగు అవసరం. ఈ వస్తువులన్నింటినీ కలిపి పేస్ట్ లా చేసి ముఖం , మెడపై అప్లై చేసి, గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కనుక ఇది మీ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్, ఓట్ మీల్ తో మచ్చలేని చర్మాన్ని పొందండి

ఈ ఫేస్ మాస్క్ తయారు చేయడానికి అర కప్పు కోకో పౌడర్, 3 చెంచాల ఓట్ మీల్, 1 చెంచా క్రీమ్, తేనె కలపండి. తర్వాత ముఖం, మెడపై 20 నిమిషాలు అప్లై చేసి గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. మీరు ఈ ఫేస్ మాస్క్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు.

### చాక్లెట్, శనగపిండి మాస్క్ మీ చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది.

ఈ మాస్క్ తయారు చేయడానికి మీకు 2 చెంచాల శనగపిండి, 1 చెంచా పెరుగు, అర కప్పు కోకో పౌడర్, సగం నిమ్మకాయ అవసరం. ఈ వస్తువులన్నింటినీ కలిపి ఈ ఫేస్ మాస్క్‌ను ముఖంపై 30 నిమిషాలు అప్లై చేసి, ఆరిన తర్వాత ముఖం కడుక్కోవాలి. మీరు దీన్ని వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. నిమ్మకాయలో విటమిన్ సి ఉంటుంది. ఇది ముఖం మీద నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్ , పసుపు ఫేస్ మాస్క్ తో మెరిసే చర్మాన్ని పొందండి

ఈ మాస్క్ తయారు చేయడానికి 2 టీస్పూన్ల కోకో పౌడర్, 1 టీస్పూన్ పసుపు పొడి , 2 టీస్పూన్ల పాలు కలిపి ముఖం మీద 20 నిమిషాలు అప్లై చేయండి. ఇది మీకు మచ్చలేని, ప్రకాశవంతమైన చర్మాన్ని ఇస్తుంది.

# తేనెలో జీడిపప్పు నానబెట్టి ఎప్పుడైనా తిన్నారా? మీ గుండెకు వేయి ఏనుగుల బలం..



ఆరోగ్యానికి మేలు చేసే డ్రైఫ్రూట్స్‌లలో జీడిపప్పు ముఖ్యమైనది. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని.. జీడిపప్పు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. నిజానికి, జీడిపప్పు గుండెకు చేసే మేలు మరే ఇతర డ్రైఫ్రూట్స్ కూడా చేయవని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని చెబుతున్నారు. దీంతో గుండె జబ్బులు రాకుండానూ నిరోధించవచ్చు. వీటిల్లో ఎక్కువగా ఉండే మెగ్నీషియం కూడా గుండెకు ఎంతో మేలు చేస్తుంది. అయితే మనలో చాలా మందికి జీడిపప్పును వేయించుకుని.. దానిపై లైట్‌గా చాట్ మసాలా చల్లి కాస్త ఉప్పుగా, కారంగా వీటిని తినడం అలవాటు. అలాగే కొందరికి పంచదారతో లేదంటే బెల్లంతో పాకం పట్టి అందులో కలిపి వీటిని తింటుంటారు. అయితే.. మీకు తెలుసా? తేనెలో జీడిపప్పు నానబెట్టి తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్ని లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు ముఖ్యంగా ప్రతి సీజన్లో వచ్చే వ్యాధుల నుంచి ఆరోగ్యాన్ని కాపడటంలో జీడిలోని సుగుణాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు. తేనెలో జీడిపప్పు నానబెట్టి తీసుకోవడం వల్ల వీటిలోని కాల్షియం, సోడియం, విటమిన్ సి, విటమిన్ బి, విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, జింక్,